
3rd ANNIVERSARY CELEBRATIONS
# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | గురువారం 26 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 329/ పేజీలు : 8 / వెల : రూ.5/-



అల్పపీడనం ఎఫెక్ట్..



## ప్లాట్ల క్రమబద్ధీకరణకు
# పచ్చజెండా

- ఎల్ఆర్ఎస్‌లో 14 వేల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి మార్గదర్శకాలు
- మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలని పట్టణాభివృద్ధి సంస్థలకు ప్రభుత్వం ఆదేశాలు
- రూ.470 కోట్ల ఫీజులు మళ్లించి వెతలు మిగిల్చిన వైకాపా సర్కారు

వైకాపా ప్రభుత్వంలో కోట్ల రూపాయల ఫీజులు వసూలుచేసి ప్లాట్లు క్రమబద్ధీకరించకుండా ప్రజలను అప్పులపాలు చేసిన లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)పై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది.


2

**అమరావతి:** వైకాపా ప్రభుత్వంలో కోట్ల రూపాయల ఫీజులు వసూలుచేసి ప్లాట్లు క్రమబద్ధీకరించకుండా ప్రజలను అప్పులపాలు చేసిన లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్)పై కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. పెండింగ్ దరఖాస్తులను మార్చి నెలాఖరులోగా పరిష్కరించి ప్రజల వెతలు తీర్చాలని నిర్ణయించింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మార్గదర్శకాలు జారీచేసింది.

**పెండింగ్ దరఖాస్తులపై మళ్లీ తాఖీదులు..** పట్టణాభివృద్ధి సంస్థల్లో అపరిష్కృతంగా నిలిచిపోయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై మరోసారి తాఖీదులు ఇవ్వనున్నారు. వీటి పరిష్కారానికి దరఖాస్తుదారుల నుంచి రావాల్సిన అదనపు సమాచారం, దస్త్రాలు, చెల్లించాల్సిన ఫీజులపై నోటీసులు

## వాజ్‌పేయికి రాష్ట్రపతి, ప్రధాని
# నివాళులు

ఢిల్లీలోని సదైవ్ అటల్‌లో వాజ్‌పేయి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ







**దిల్లీ:** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా బుధవారం దిల్లీలోని 'సదైవ్ అటల్' వద్ద ప్రముఖులు నివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా పలువురు ప్రముఖులు అంజలి ఘటించారు. పరిపాలన, ప్రజా సంక్షేమంపై వాజ్‌పేయి చూపిన అంకితభావం భావి తరాలకు మార్గదర్శకమని హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. "భారతజాతి గర్వించదగిన నేత వాజ్‌పేయి. ఆయన దూరదృష్టి వల్లే నేడు మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతోంది. దేశం గురించి ఆయన ఆలోచించే తీరు విలక్షణమైనది. సంస్కరణల ప్రతిపాదనలపై వాజ్‌పేయి స్పందించిన తీరు ఎన్నటికీ మరచిపోలేను" అని చంద్రబాబు 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చారు. వాజ్‌పేయిని భారత రాజకీయాల్లో 'రెండో నెహ్రూ'గా శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ పేర్కొన్నారు.

రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి ఖరారైంది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్.. రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు నిర్ణయించింది. దశల వారీగా రూ.95 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.




## రాష్ట్రంలో బీపీసీఎల్...
# ఆయిల్ రిఫైనరీ

- దశల వారీగా రూ.95 వేల కోట్ల పెట్టుబడులతో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు
- రూ.6,100 కోట్లతో ప్రీ ప్రాజెక్టు కార్యకలాపాలకు బోర్డు ఆమోదం
- ఎన్ఎస్ఈకి రాసిన లేఖలో ధ్రువీకరించిన సంస్థ

..2లో..



## ఢిల్లీలో ఎన్డీఏ నేతల కీలక సమావేశం..

హాజరైన సీఎం చంద్రబాబు..

ఢిల్లీ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా ఉన్నారు.. బుధవారం ఉదయం సదైవ్ అటల్ దగ్గర మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి చంద్రబాబు నివాళులర్పించారు.. అనంతరం ఎన్డీఏ సమావేశంలో పాల్గొన్నారు.. ఆ తర్వాత కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తో సమావేశమయ్యారు.

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) నేతలు సమావేశమయ్యారు. ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీఏ నేతల సమావేశం జరిగింది. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, అమిత్‌షా అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, జేడీ-యూ నేత, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్, అలాగే జేడీ (ఎస్) నేత, కేంద్ర మంత్రి హెచ్‌డి కుమారస్వామి సహా ఎన్డీఏ పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశం

..2వ పేజీలో

## ప్రత్యేక సాయం చేయండి..
# ఏపీని ఆదుకోండి

"రాష్ట్ర ఆర్థికవ్యవస్థను వైకాపా ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది. ఐదేళ్లకు రావాల్సిన రెవెన్యూలోటు గ్రాంటును మూడేళ్లలోనే వాడేసింది.

### ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు వినతి

- అమరావతి, పోలవరాలను గాడిన పెట్టడంలో సహకరించినందుకు ధన్యవాదాలు
- ఆర్సెలార్ మిత్తల్ ఉక్కుపరిశ్రమకు ముడి ఖనిజం లభ్యమయ్యేలా చూడాలని విన్నపం
- కేంద్రమంత్రులు అమిత్‌షా, నిర్మలా సీతారామన్, కుమారస్వామి, అశ్వినీ వైష్ణవ్‌లతో భేటీలు
- కూటమి సమన్వయంపై ఎన్డీయే పక్షాల నేతలతో సమాలోచనలు



**దిల్లీ:** "రాష్ట్ర ఆర్థికవ్యవస్థను వైకాపా ప్రభుత్వం అస్తవ్యస్తం చేసింది. ఐదేళ్లకు రావాల్సిన రెవెన్యూలోటు గ్రాంటును మూడేళ్లలోనే వాడేసింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు ప్రత్యేక సాయం చేయాలి" అని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తిచేశారు. దివంగత నేత అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు దిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సుమారు గంటపాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ - 2047ను ప్రధానమంత్రికి అందించి, దాని సాకారానికి కేంద్రం తరఫున అన్నిరకాలుగా సాయం అందించాలని కోరారు. వచ్చేనెలలో ప్రధాని చేతుల మీదుగా రాష్ట్రంలో ఆవిష్కరించే భారీ ప్రాజెక్టుల గురించి చర్చించారు. గత బడ్జెట్‌లో పోలవరం, అమరావతి ప్రాజెక్టులను గాడిన పెట్టేలా కేంద్రం సాయం ప్రకటించిన తర్వాత ఇప్పటివరకు సాధించిన పురోగతి గురించి, వచ్చేనెలలో రెండు భారీ ప్రాజెక్టుల పనులు ప్రారంభించబోతున్న విషయం గురించి ప్రధానికి వివరించారు. వైకాపా ప్రభుత్వం 94 కేంద్రప్రభుత్వ పథకాలను దారి మళ్లించి వాటి అమలును నిలిపేయడం వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. వాటిలో 74 పథకాలను పునఃప్రారంభించామని, అందువల్ల ఆ పథకాలకు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదలయ్యేలా చేయూతనివ్వాలని కోరారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని ప్రధానికి వివరించి దానికి ముడిఖనిజం సరఫరా అయ్యేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. ఆ సంస్థ ఏర్పాటుకు వివిధ శాఖల అనుమతులు త్వరగా లభించేలా చూడాలని విన్నవించారు. తర్వాత హోంమంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో వేర్వేరుగా 45 నిమిషాలకు పైగా భేటీ అయ్యారు. వచ్చే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తగిన సాయం అందేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. అంతకుముందు మధ్యాహ్నం ఎన్డీయే నేతల భేటీ ముగిసిన తర్వాత

..2వ పేజీలో

# రాష్ట్రంలో బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ

**దశల వారీగా రూ.95 వేల కోట్ల పెట్టుబడులతో గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు**
**రూ.6,100 కోట్లతో ప్రీ ప్రాజెక్టు కార్యకలాపాలకు బోర్డు ఆమోదం**
**ఎన్ఎస్ఈకి రాసిన లేఖలో ధ్రువీకరించిన సంస్థ**

**అమరావతి, ఢిల్లీ :** రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి ఖరారైంది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్.. రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు నిర్ణయించింది. దశల వారీగా రూ.95 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దేశంలో ఇప్పటికే మూడు (ముంబయి, కొచ్చి, మధ్యప్రదేశ్‌లోని బినాల్లో) రిఫైనరీలను ఏర్పాటు చేసిన బీపీసీఎల్ నాలుగోది ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంది. రూ.6,100 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించి ముందస్తు కార్యకలాపాలు చేపట్టడానికి సంస్థ పాలకమండలి సమావేశం మంగళవారం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)కి మంగళవారం రాసిన లేఖలో సంస్థ పేర్కొంది. 'సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్– 2015లోని 30వ నిబంధన ప్రకారం తూర్పు తీర ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ కం పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు సంబంధించిన ముందస్తు కార్యకలాపాలు ప్రారంభించడానికి ఆమోదం తెలిపాం. ఇందులో పలు అంశాలపై ప్రాథమిక అధ్యయనాలు, భూసేకరణ, డీపీఆర్ తయారీ, పర్యావరణ ప్రభావ మదింపు, ప్రాథమిక డిజైన్ ఇంజినీరింగ్ ప్యాకేజీ, ఫ్రంట్ ఎండ్ ఇంజినీరింగ్ డిజైన్ తదితరాలు ఉంటాయి' అని పేర్కొంది. దీన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఎన్ఎస్ఈని కోరింది. గత ప్రభుత్వం పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు చూసేందుకే భయపడి పారిపోయేలా చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలో దిగ్గజ సంస్థలు భారీ పెట్టుబడులతో రాష్ట్రం బాట పట్టాయి. ఉక్కు రంగంలో దిగ్గజ సంస్థ ఆర్సెలార్ మిత్తల్ రూ.1,61,198 కోట్లు, ఇంధన రంగంలో రిలయన్స్ రూ.65 వేల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చాయి. విశాఖలో టీసీఎస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ అంగీకరించింది.




**గుజరాత్‌తో పోటీ తట్టుకుని..** బీపీసీఎల్ పెట్టుబడులను దక్కించుకునేందుకు గుజరాత్ నుంచి తీవ్ర పోటీ ఎదురైంది. దాన్ని అధిగమించి బీపీసీఎల్‌ను రాష్ట్రానికి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలమైంది. నిరంతర పర్యవేక్షణ, సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరపడం ద్వారా ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా కృషి చేసింది. సంస్థ ప్రతినిధి బృందం.. ప్రాజెక్టు ఏర్పాటుకు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం ప్రాంతాలను పలు దఫాలు పరిశీలించింది. రాష్ట్ర ప్రభుత్వంతో సంస్థ ప్రతినిధులు సంప్రదింపులు జరిపి, దీనిపై తుది నిర్ణయం తీసుకున్నారు. సమీపంలో పోర్టు, రిఫైనరీ ఏర్పాటుకు అవసరమైన భూములు అందుబాటులో ఉండటం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని రామాయపట్నాన్ని అనువైన ప్రాంతంగా బీపీసీఎల్ ఎంపిక చేసింది. నిర్మాణంలో ఉన్న రామాయపట్నం పోర్టులో రిఫైనరీ కోసం క్యాప్టివ్ విధానంలో బెర్త్‌ను కేటాయించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

**5 వేల ఎకరాల భూములు అవసరం...** బీపీసీఎల్ ప్రాజెక్టు కోసం సుమారు 5 వేల ఎకరాలు అవసరమని సంస్థ ప్రతిపాదించింది. ఆ మేరకు భూసేకరణకు సుమారు రూ.1,500 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ముందస్తు కార్యకలాపాలకు ప్రతిపాదించిన రూ.6,100 కోట్లలో భూసేకరణ ఖర్చు పోనూ.. మిగిలిన రూ.4,600 కోట్లను ఇతర అవసరాల కోసం వెచ్చించనున్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సుమారు లక్ష మందికి ఉపాధి లభించనుంది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత 5 వేల మందికి శాశ్వత ఉపాధి లభించే అవకాశం ఉందని అంచనా. ప్రాజెక్టు ఏర్పాటుపై బీపీసీఎల్‌తో త్వరలో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు అధికారులు తెలిపారు. మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీపీసీఎల్ ప్రస్తుతం తనకున్న మూడు రిఫైనరీల ద్వారా ఏటా ప్రపంచంలోని ఆరు ఖండాల నుంచి వచ్చే 96 రకాల చమురును దాదాపు 40 మిలియన్ టన్నుల మేర శుద్ధి చేస్తోంది.

**చంద్రబాబు దార్శనిక నాయకత్వానికి నిదర్శనం: లావు** బీపీసీఎల్ లేఖను తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనిక నాయకత్వానికి ఇదో నిదర్శనం. ఆయన మార్గదర్శకత్వంలో రాష్ట్రం క్రమంగా ఊపందుకుంటూ అసమానమైన అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. రాష్ట్రానికి ఉన్న అపారసామర్థ్యాన్ని గుర్తించి రిఫైనరీ ఏర్పాటు కోసం ఎంచుకున్నందుకు బీపీసీఎల్ యాజమాన్యానికి ధన్యవాదాలు' అని అందులో పేర్కొన్నారు.

# ప్లాట్ల క్రమబద్ధీకరణకు పచ్చజెండా

**ప్రత్యేక ఖాతాల్లో నిధులు ఖాళీ..** గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ద్వారా ఫీజుల కింద వచ్చే కోట్ల రూపాయల ఆదాయంపైనే శ్రద్ధపెట్టింది. రూ.470 కోట్లకుపైగా వచ్చిన ఫీజులను ఇతర అవసరాలకు వాడేసుకుంది. పట్టణాభివృద్ధి సంస్థల్లో ఇందుకోసం ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు ప్రారంభించి వాటిలోనే ఫీజుల మొత్తాన్ని జమచేయాలన్న నిర్ణయానికి తూట్లు పొడిచింది. నిధులు మళ్లించడంతో క్రమబద్ధీకరణ ఫీజులతో పట్టణాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశం కూడా ఆచరణలో నీరుగారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, చిత్తూరు తదితర ప్రాంతాల్లో అప్పట్లో క్రమబద్ధీకరణ ఫీజుల కింద పట్టణాభివృద్ధి సంస్థలకు అత్యధిక ఆదాయం వచ్చింది. ఇందులో నుంచి రూపాయి కూడా మిగల్చకుండా గత ప్రభుత్వం లాగేసుకుంది.

సిద్ధం చేస్తున్నారు. గతంలోనూ ఇలాగే తాఖీదులిచ్చినా స్పందన లేదని అధికారులు చెబుతున్నారు. లైసెన్సడ్ సర్వేయర్ల ద్వారా ప్రజలు మొదట ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేశారు. నోటీసులు వారికే వెళ్లినా.. చాలామంది సరిగా స్పందించలేదు. దరఖాస్తుదారులతో సర్వేయర్లు మాట్లాడి పట్టణాభివృద్ధి సంస్థలు అడిగిన అదనపు సమాచారం పంపాలి. అలాంటి ప్రయత్నం లోపించడంతో పెండింగ్ దరఖాస్తులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రభుత్వ తాజా ఆదేశాలతో చిరునామా అందుబాటులో ఉన్న దరఖాస్తుదారులకు పోస్టులో నోటీసులు పంపనున్నారు. మిగతా వారి ఫోన్లకు సమాచారం అందివ్వనున్నారు. అడిగిన అదనపు సమాచారం, దస్త్రాలు పంపిన వారందరి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని పట్టణాభివృద్ధి సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది.



**సమీక్షలు లేవు... దరఖాస్తుల పరిష్కారానికి ఆదేశాల్లేవు...** ఎల్ఆర్ఎస్ ప్రవేశపెట్టిన గత ప్రభుత్వం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై గత ఐదేళ్లలో చేసిన సమీక్షలు నామమాత్రమే. ఫీజుల వసూళ్ల కోసం ప్రజలకు వరుసగా నోటీసులివ్వడం తప్పితే అసలు మంత్రిస్థాయిలో సమీక్షలూ చేయలేదు. పరిష్కరించామని చెబుతున్న 30 వేల దరఖాస్తుల విషయంలోనూ పునఃపరిశీలన చేయాల్సి ఉంది. పట్టణాభివృద్ధి సంస్థల రికార్డుల్లో పరిష్కరించామని చూపిస్తున్న చాలా దరఖాస్తులు వాస్తవంగా పెండింగ్‌లో ఉన్నాయి. బాధితుల ఆవేదన అధికారులకు పట్టడం లేదు. ఎల్ఆర్ఎస్‌లో పరిష్కరించామని చెబుతున్న దరఖాస్తులపై వినతుల స్వీకరణకు, పెండింగ్‌లో ఉన్నవాటి పరిష్కారానికి పట్టణాభివృద్ధి సంస్థల వారీగా మేళాలు నిర్వహించాలని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రత్యేక సాయం చేయండి... ఏపీని ఆదుకోండి

**(మొదటిపేజి తరువాయి)** భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామితో చంద్రబాబు భేటీ అయ్యారు. ఇందులో విశాఖ ఉక్కు పునరుజ్జీవానికి కేంద్రంతరఫున చేయాల్సినసాయం గురించి చర్చించారు.

**రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..** తర్వాత తన అధికార నివాసానికి వచ్చిన రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌తో గంటపాటు సమావేశమయ్యారు. విశాఖ రైల్వేజోన్ శంకుస్థాపన, వాల్తేరు రైల్వే డివిజన్ కొనసాగింపు, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేయడం, అవసరమైన చోట్ల ఆర్ఓబీ, ఆర్‌యూబీల నిర్మాణం, రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ పనులను వేగవంతంగా పూర్తిచేయడంపై చర్చించారు. సాంకేతిక రంగంలో డీప్‌టెక్, ఏఐ ఆధారిత సంస్థలు విశాఖలో ఏర్పాటుచేయడానికి ఉన్న అవకాశాలు, అందుకు కేంద్రప్రభుత్వ పరంగా అందించాల్సిన ప్రోత్సాహకాల గురించి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు.

**మరింత సమన్వయంతో పనిచేయాలని ఎన్డీయే పక్షాల నిర్ణయం..** దిల్లీలో జరిగిన ఎన్డీయే నేతల సమావేశంలో హిందూస్థానీ అవామ్ మోర్చా నేత జీతన్‌రామ్ మాంఝీ, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, కుమారస్వామి వాజ్‌పేయీకి నివాళులర్పించే కార్యక్రమం ముగిసిన తర్వాత భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల సమావేశం జరిగింది. ఇందులో హోంమంత్రి అమిత్ షాతో పాటు, కేంద్రమంత్రులు కుమారస్వామి (జేడీయూ), జీతన్‌రాం మాంఝీ (హమ్), రాజీవ్ రంజన్ సింగ్ (జేడీయూ), భూపేందర్ యాదవ్ (భాజపా), రామ్మోహన్ నాయుడు, లావు శ్రీకృష్ణదేవరాయలు (తెదేపా), ప్రతాప్‌రావ్ జాదవ్ (శివసేన), అనుప్రియా పటేల్ (అప్నాదళ్), అరుణ్‌సింగ్ (భాజపా), తుషార్ వెళ్లపల్లి (భారత్ ధర్మ జనసేన–కేరళ), వినయ్‌కోరె (జన్‌సురాజ్యశక్తి–మహారాష్ట్ర), సంజయ్ నిషాద్ (నిషాద్ పార్టీ), జాన్‌పాండియన్ (టీఎంఎంకె–తమిళనాడు), ఉపేంద్ర కుష్వాహ (రాష్ట్రీయ లోక్‌సమతాపార్టీ–బిహార్)లు పాల్గొన్నారు. ఈ సమావేశం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరిగింది. ఇందులో ప్రధానంగా ఎన్డీయే పార్టీల మధ్య మరింత సమన్వయం, కేంద్ర పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడడం లాంటి అంశాలపైనే చర్చించినట్లు



సమాచారం. ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా అంబేడ్కర్‌పై తన వ్యాఖ్యలను కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎలా వక్రీకరించిందీ అమిత్‌షా వివరించినట్లు తెలిసింది. తన ప్రసంగంలో అంబేడ్కర్‌కు సంబంధించిన అంశాలపై చాలాసేపటి తర్వాత కాంగ్రెస్‌పార్టీ ఒక భాగాన్నే తీసుకొని దుష్ప్రచారానికి తెగబడిందని, కేంద్రంపై బురద జల్లే కుటిలయత్నాలు చేసిందని వ్యాఖ్యానించినట్లు సమాచారం. సమావేశానంతరం తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు విలేకర్లతో మాట్లాడారు. ఈ భేటీలో ఎన్డీయే ఎంపీలంతా మరింతగా సమన్వయంతో పనిచేయాలని, జిల్లా స్థాయిల్లో జరిగే దిశా సమావేశాలను ఉపయోగించుకొని క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని నాయకత్వం సూచించినట్లు చెప్పారు. "వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించడానికి, దేశప్రజలకు మరింత ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ఈ సమావేశానంతరం భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**భారతజాతి గర్వించదగ్గ నేత వాజ్‌పేయీ**
**మాజీ ప్రధాని, దివంగత నేత వాజ్‌పేయీ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సీఎం చంద్రబాబు**

భారతజాతి గర్వించదగ్గ నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ అని చంద్రబాబు కొనియాడారు. 'నేషన్ ఫస్ట్' అని ఎప్పుడూ భావించే ఆయనతో కలిసి పనిచేసిన అనుభూతి తనకు చిరకాలం గుర్తుండిపోతుందని తెలిపారు. వాజ్‌పేయీ శతజయంతి సందర్భంగా ఎక్స్ వేదికగా నివాళులు అర్పించారు. "దేశగతిని మార్చిన ఆయన దూరదృష్టి కారణంగానే మనం ప్రపంచ దేశాలతో పోటీపడుతున్నాం. దేశం గురించి వాజ్‌పేయీ ఆలోచించే తీరు విలక్షణమైంది. దానికి ఆధునికత, సాంకేతికత జోడించాలని సూచించినప్పుడు, సంస్కరణల గురించి ప్రతిపాదనలు చేసినప్పుడు ఆయన స్పందించిన తీరును ఎప్పటికీ మర్చిపోలేను" అని చంద్రబాబు గత జ్ఞాపకాల్ని గుర్తుచేసుకున్నారు.

**12 గంటలపాటు.. నిర్విరామంగా.. దిల్లీలో కొనసాగిన చంద్రబాబు పర్యటన**

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. చిత్రంలో కనకమేడల రవీంద్రకుమార్, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ సానా సతీష్, కేంద్ర మంత్రులు శ్రీనివాసవర్మ, చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీ పర్యటన ఉదయం 8.30 నుంచి రాత్రి 8.30 వరకు తీరిక లేకుండా సాగింది. ఉదయం రాష్ట్రీయ స్మృతిస్థల్‌కు చేరుకొని వాజ్‌పేయీ సమాధి సదైవ్ అటల్ వద్ద ఎన్డీయే నేతలతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వరుసగా ఎన్డీయే కూటమి నేతల సమావేశం, ప్రధానమంత్రి, కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. ఆయన చివరి సమావేశం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో రాత్రి 8.30కు ముగిసింది. ఆయన వెంట ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు, ఎంపీలు ఉన్నారు.

# ఢిల్లీలో ఎన్డీఏ నేతల కీలక సమావేశం..

**(మొదటిపేజి తరువాయి)** ఎజెండాపై అధికారికంగా ఎలాంటి సమాచారం లేకపోయినా, సుపరిపాలన, రాజకీయ అంశాలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.. అయితే.. పార్లమెంట్ సమావేశాలలో ఎన్డీఏ పక్షాల సమన్వయంతో పాటు, రాజ్యాంగంపై ఉభయస సభల్లో జరిగిన చర్చపై ఈ సమావేశంలో చర్చించారు.

**అమిత్ షా వ్యాఖ్యలు.. జమిలి ఎన్నికలపై..** అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని.. దీనిపై ఎన్డీఏ పక్షాలు ఎదురుదాడి చేయాలని బీజేపీ కోరుతోంది. దీనిపై వ్యూహాన్ని రచించేందుకు ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.. జమిలి ఎన్నికల బిల్లు, ఎన్నికల సంఘం తీసుకు వచ్చిన నూతన సంస్కరణలపై సైతం చర్చించినట్లు సమాచారం. జనవరి 8వ తేదీన జమిలి ఎన్నికలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ తొలి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఎన్డీఏ మిత్రపక్షాలు చర్చించినట్లు తెలుస్తోంది. అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుతో పాటు భవిష్యత్‌లో ఈ ఫథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం పై ఎన్డీఏ సమావేశంలో చర్చించామని టీడీపీ ఎంపీ లావు కృష్ణ దేవరాయలు అన్నారు. ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలని బీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న దిశ మీటింగ్‌లను ఉపయోగించుకుని ఎంపీలు తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సమావేశంలో చర్చించినట్లు కృష్ణదేవరాయలు తెలిపారు.


**బిజీబిజీగా సీఎం చంద్రబాబు..** ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు బిజీబిజీగా ఉన్నారు.. ఉదయం సదైవ్ అటల్ దగ్గర మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి చంద్రబాబు నివాళులర్పించారు.. అనంతరం ఎన్డీఏ సమావేశంలో పాల్గొన్నారు.. ఆ తర్వాత కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తో సమావేశమయ్యారు.. సాయంత్రం 5 గంటలకు ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ కానున్నారు.. అనంతరం అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు సమావేశం కానున్నారు..

# అల్పపీడనం ఎఫెక్ట్..

**తెలుగు రాష్ట్రాల్లో వర్షాలే.. వర్షాలు..**

**తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు విస్తరంగా వర్షాలు కురుస్తాయని .. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ వార్నింగ్ ఇచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాతావరణం ఎలా ఉండనుంది.. ఐఎండీ అధికారులు ఏం చెబుతున్నారు అనే విషయాలను తెలుసుకోండి..**

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. 24 గంటల్లో అల్పపీడనం బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.. ప్రస్తుతం పశ్చిమ మధ్య –




నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతుందని.. క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.. అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపారు.. అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే రాబోయే ఐదు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు.. తీవ్ర అల్పపీడనం ప్రభావంతంతో ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, మన్యంతో పాటు.. నెల్లూరు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ.. 24 గంటల్లో కోస్తాలో తేలిక నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల సూచించారు. ప్రధాన ఓడ రేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోతకు వచ్చిన వరి పంట నీటిపాలవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలో ప్రత్తి పంటకు భారీ నష్టం వాటిల్లింది. ప్రభుత్వమే ఆదుకోవాలి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**తెలంగాణలో..** మరోవైపు తెలంగాణపై అల్పపీడన ప్రభావం పడింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల దగ్గరకు తెచ్చిన రైతుల ధాన్యం తడిసి ముద్దవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. కోనుగోలు కేంద్రాల దగ్గర ధాన్యం కోనుగోళ్లు స్పీడ్ అప్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**హైదరాబాద్‌లో సైతం..** అటు హైదరాబాద్‌లో అల్పపీడన ప్రభావంతో పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసాయి. ఓవైపు చలి.. మరోవైపు చిరుజల్లులతో నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో సినీప్రముఖుల భేటీ..

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖులు భేటీ కానున్నారు. గురువారం (డిసెంబర్ 26న) ఉదయం 10 గంటలకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఇండస్ట్రీలోని పలువురు ప్రముఖులు సమావేశంకానున్నట్లు ఎఫ్?డీసీ ఛైర్మన్ దిల్ రాజ్ ప్రకటించారు.**

**ఈ సమావేశంలో ఇండస్ట్రీలోని సమస్యల గురించి ముఖ్యమంత్రితో చర్చించనున్నారు.**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సినీ ప్రముఖులు కలవనున్నారు. డిసెంబర్ 26న ఇండస్ట్రీలోని పలువురు ప్రముఖులు, దర్శకనిర్మాతలు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం కానున్నారని ఎఫ్?డీసీ ఛైర్మన్ దిల్ రాజ్ తెలిపారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ను నిర్మాత దిల్ రాజ్, నిర్మాత అల్లు అరవింద్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిని టాలీవుడ్ పెద్దలు కలవనున్నట్లు ప్రకటించారు దిల్ రాజ్. ఈ భేటీకి సంబంధించి ఇప్పటికే సీఎంవో నుంచి సైతం అనుమతి లభించిందని అన్నారు. ఇప్పటికే బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.1 కోటి.. డైరెక్టర్ సుకుమార్ రూ.50 లక్షలు.. పుష్ప నిర్మాతలు రూ.50 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, అల్లు అరవింద్, పలువురు నిర్మాతలు, దర్శకులు.. ప్రభుత్వం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, దామోదర రాజనర్సింహతోపాటు మరికొందరు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో తాజా పరిణామాలు, సినిమా పరిశ్రమ సమస్యలు, ఇండస్ట్రీ అభివృద్ధిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్య వారధిగా తాను ఉంటానని దిల్ రాజు అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన ఇండస్ట్రీలో రేవతి అనే మహిళ మరణించిన సంగతి తెలిసిందే. ఆమె కొడుకు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడగా.. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం దిల్ రాజు, అల్లు అరవింద్.. శ్రీతేజ్ ను పరామర్శించారు. అతడి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శ్రీతేజ్ తొందరగా కోలుకుంటున్నాడని.. 72 గంటల నుంచి వెంటిలేటర్ లేకుండా ఉన్నాడని నిర్మాత దిల్ రాజు తెలిపారు. అయితే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ ను ఇదివరకే పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బన్నీ మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చారు.

## ఆనందప్ప కుటుంబాన్ని పరామర్శించిన
# పురం ఇంచార్జి దీపిక




**హిందూపురం డిసెంబర్ 25సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం కోడిపల్లి వైసీపీ కార్యకర్త ఆనందప్ప బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జ్ దీపికమ్మ కోడిపల్లికి వెళ్ళి ఆనందప్ప మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి, అతని కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి, కోడిపల్లి రమేష్ రెడ్డి, నిసార్, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, మైదుగోళం రామాంజి, రుద్రప్ప, లక్ష్మీనారాయణ రెడ్డి, వేనయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన
# జనయేత్రి ఫౌండేషన్

**పూరి గుడిసె దగ్ధం కావడంతో విచారం వ్యక్తం చేసి,అండగా నిలిచిన వైనం**

**కులమతాలకు,అతీతంగా మానవసేవే మాధవసేవ అనీ ముందుకు వెళు తున్న జనయేత్రి ఫౌండేషన్.. 20000 వేల ఆర్థిక సహాయం అందజేత**

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 25 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ 35వవార్డ్ కు చెందిన నిరుపేద కుటుంబం దాసరి సతీష్,స్వప్న వారి యొక్క పూరి గుడిసె గత మూడు రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధం అవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునిర్ అహ్మద్ షరీఫ్ వారి కుటుంబాన్ని




పరామర్శించి విచారం వ్యక్తం చేసి వెంటనే 25 కేజీ ల బియ్యం కూరగాయలు నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. మీకు మేము అండగా ఉంటానని చెప్పారు. మూడు రోజుల తరువాత జనయేత్రీ గ్రూప్ ద్వారా వారికి 20000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి స్టీల్ సామాన్లు జనయేత్రి ఫౌండేషన్ ఆఫీసులో వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డా. మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరికి, ప్రమాద సమయంలో చేయూతనివ్వాలని ప్రతి ఒక్కరు మానవత దృక్పథం కలిగిన ఉండాలని కోరారు. వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ పెట్టగానే స్పందించిన ప్రతి ఒక్క జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు నేను ఒక మంచి కార్యక్రమం చేద్దాము అని సంకల్పించిన వెంటనే నా జనయేత్రి కుటుంబ సభ్యులు నాకు అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు నా యొక్క అభినందనలు మీ సహాయ సహకారాలు ఇలాగే ఉంటే రాబోయే కాలంలో ఇలాంటి వారిని ఇంకా కొంతమందిని ఆదుకోవడం జరుగుతుంది. మీ సహాయ సహకారాలు నాకే ఎప్పుడూ ఉండాలని నాలాగే మీరు విశాల హృదయం కలిగిన వారు ఉండడం నేను చేసుకున్న పుణ్యం గా భావిస్తున్నానుఅన్నారు. ఈకార్యక్రమంలో నల్గొండ జిల్లా జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్,ప్రధానకార్యదర్శి తాజ్ బాబ,ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ నాగు,యాదగిరి,అమీర్ అలీ, షాహిర్, చరణ్, సీతారాం, రాఘవ, రఫీ, రషీద్, శంకర్, సత్యం, షేక్ రూహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న కాపీ హౌస్ లో రక్త దాన శిభిరం

**రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గౌరి శంకర్**

**పాడేరు డిసెంబర్ 25 సూర్య న్యూస్:** అల్లూరి జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏ ఎస్ దినేష్ కుమార్ , సంయుక్త కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ అభిషేక్ గౌడ్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ పాడేరు వారి ఆధ్వర్యంలో ఈనెల 27 నా శుక్రవారం పాడేరు స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న కాఫీ హౌస్ మెయిన్ రోడ్డు పాడేరులో మెగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి గౌరీ శంకర్రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం ఏరియా హాస్పిటల్ ఉన్న బ్లడ్ బ్యాంకులో పూర్తిగా రక్త నిల్వలు అందుబాటులో లేని కారణంగా ఈ



కార్యక్రమాన్ని అత్యవసరంగా నిర్వహిస్తున్నామని కావున యువతి యువకులు స్వచ్ఛంద సేవా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పోలీస్ శాఖ వారు వైద్య శాఖ వారు ఎన్జీవోస్ అందరూ మా యొక్క రక్తదాన శిబిరంలో పిలుపు మేరకు పాల్గొని రక్తదానము చేయవలసిందిగా మిక్కిలి వినయ పూర్వకంగా కోరుచున్నామాన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించి సహకరించవలసిందిగా పత్రికముఖంగా తెలియజేస్తున్నమని కోరారు.

## వాజ్పేయి జయంతి సందర్భంగా
# చిత్రపటానికి పూలమాలలు

**పామిడి డిసెంబర్ 25 సూర్య న్యూస్** పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు ఆధ్వర్యంలో బుధవారం భరతమాత ముద్దుబిడ్డ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు భారతరత్న మాజీ ప్రధాన మంత్రి వర్యులు మార్గదర్శిశ్రీ అటల్ బీహార్ వాజ్ పాయ్ శేత జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల



మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పామిడి బిజెపి నాయకులు జోహార్ అటల్ బీహార్ వాజ్పేయి అని నినాదం చేస్తూ వాజ్పేయి భారతీయ జనతా పార్టీ కోసం ఎనలేని సేవలు చేశారు ఈరోజు మనమందరం అధికారంలో ఉన్నామంటే గతంలో పార్టీ సీనియర్లు కలుపుకొని పోయి బిజెపి పార్టీ బలపడడానికి చాలా కష్టపడ్డారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంజి నాయక్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ పూజారి లక్ష్మీదేవి శ్రీధర్. మనోజ్ కుమార్. పవన్ కుమార్ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్. రామ్ నరేష్. మంజునాథరావు అమర్నాథ్ రెడ్డి లింగమూర్తి. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యో...నారాయణో హరి..!

**అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపిలు..!... శివకుమార్ ఆర్ఎంపి...వైద్యం మాత్రం ఎంబిబిఎస్ ఎండి స్థాయిలో..!**

**పైసలకు కక్కుర్తి పడి రోగులకు సెలైన్ ఎక్కిస్తూ,అధిక మోతాదు యాంటీబయోటిక్స్ లతో వైద్యం...!**

**గ్రామీణ వైద్యం పేరుతో అందినకాడికి దోచుకుంటూ...!....కన్నెత్తి చూడని జిల్లా వైద్య అధికారులు...!**

**హొళగుంద డిసెంబర్ 25 సూర్య న్యూస్:** ఆర్ఎంపి వైద్యో...నారాయణో హరి అన్న రీతిలో ఉంది ప్రస్తుత గ్రామీణ ప్రాంత ఆర్ఎంపీల వైద్యం. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర



సమయంలో వైద్యం అందక ఆర్ఎంపీలతో సరిపెట్టుకుంటున్న రోగులను ఆసరాగా తీసుకుంటూ వారి వద్ద నుండి ఆర్ఎంపి వైద్యులు అందిన కాటికి దోచుకుంటున్నారు, అలాగే తమకు తెలిసిన అందీ అందని వైద్యంతో తమ వద్దకు వైద్యం కోసం వచ్చిన వారికి హైలీ ఆంటీ బయోటిక్ మందులను ఇస్తూ రోగుల వద్దనుండి ఆందిన కాటికి దోచుకుంటున్నారు. అంతేకాకుండా తాము కేవలం ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలంటూ ప్రభుత్వం వైద్యశాఖ ఆదేశాలిస్తున్న, తాము మాత్రం ఆర్.ఎం.పి అన్న పదాన్ని మరిచి ఎంబీబీఎస్ ఎంఎస్ఎండిల రీతిలో వైద్యాన్ని అందిస్తూ వైద్యం చేయటం చూస్తుంటే వారి చేతిలో రోగుల ప్రాణాలకు భద్రత ఎంత ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఈ కోవలోనే మండలంలోని ఓ ఆర్ ఎం పి వైద్యుడి లీలలు ఇలా ఉన్నాయి. వివరాలలోకి వెళితే.... ఎంబిబిఎస్ ఎండి స్థాయిలో వైద్యం చేస్తూ శివకుమార్ అనే ఓ ఆర్ ఎం పి డాక్టర్ పైసలకు కక్కుర్తి పడి అధిక మోతాదు గల యాంటీబయోటిక్స్ మందులు ఇస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నా.. జిల్లా వైద్య అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో మండల ప్రజలు మండిపడుతున్నారు. హొళగుంద మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో శివ కుమార్ అనే వ్యక్తి పైసలకు కక్కుర్తి పడి ఏకంగా ఒక క్లినిక్ ఏర్పాటు చేసుకొని అందులో అధిక డోస్ గల వివిధ కంపెనీల యాంటీ బయోటిక్స్ దర్జాగా పెట్టుకుని ఎంబిబిఎస్ ఎండి స్థాయిలో వైద్య సేవలు అందిస్తూ అమాయక గ్రామీణ ప్రాంత ప్రజలతో చెలగాటమాడుతున్నాడు. ఆర్ ఎం పి అంటే( రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్) సదరు ప్రాక్టీసును ఎంబిబిఎస్ వైద్యుల దగ్గర పది



సంవత్సరాలపాటు పనిచేసిన అనుభవంతో పాటు పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి ఉండాలి, అప్పుడు మాత్రమే ఆ ఆర్.ఎం.పి రోగులకు జ్వరంతో బాధపడుతూ తమ దగ్గరికి వస్తే పారాసిటమల్, టాబ్లెట్ మాత్రమే ఇవ్వాలి ఏదైనా ప్రమాదం జరిగి రక్త గాయాలతో తమ దగ్గరికి వస్తే కట్టులు కట్టి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు రెఫర్ చేయాలని, రోగులకు వైద్య సేవలు అందించాలంటే బీఎస్సీ నర్సింగ్ అయినా పూర్తి చేసి ఉండాలని ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి ఇష్టా రాజ్యాంగ గొంతులో స్టెతస్కోప్, చేతిలో బిపి ఆపరేటర్ పెట్టుకుని తాను ఏర్పాటు చేసుకున్న ఆసుపత్రిలో మంచం మీద రోగులకు సెలైన్లు ఎక్కించడం, కాన్పులు చేయడం, సంతానం కలగని వారికి సంతాన సాఫల్యం కలిగిస్తామని అధిక మొత్తంలో పైసలు వసూలు చేస్తూ రోగులను నిలువు దోపిడీకి గురి చేస్తూ ఆ ఆర్.ఎం.పి, ఎంబిబిఎస్ ఎండి స్థాయిలో వైద్యం చేస్తూ నేనింతే.. నేను ఎవ్వరికి భయపడను, నన్ను ఎవరు ఏమి చేసుకోలేరు అనే ధీమా.. ఇతని నిర్వాకంపై జిల్లా వైద్యాధికారులు ఎందుకు ఇలాంటి ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోలేకపోతున్నారు. అనే ప్రశ్న అందరిలో ఉంది. చిన్నపిల్లలు, మహిళలు పండు ముసలి వారికి సైతం అధిక మోతాదు గల యాంటీబయోటెక్స్ వాడకం అలవాటు చేయడం ద్వారా ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఆ రోగి పరిస్థితి అంతే!

**అధిక మోతాదు యాంటీబయాటిక్ వాడితే:-** చిన్నచిన్న రోగాలకు అధిక మోతాదు గల వివిధ కంపెనీల యాంటీబయోటిక్ మందులు వాడితే దీర్ఘకాలిక రోగాల బారిన పడినప్పుడు, ప్రమాదాలు సంభవించినప్పుడు, శస్త్ర



చికిత్సలు వంటివి చేయించుకున్నప్పుడు యాంటీబయోటిక్స్ మందులు వాడాలని వైద్య నిపుణులు సూచిస్తే అప్పుడు యాంటీబయోటెక్స్ మందులు పనిచేయవు ఆర్ఎంపీలు చేసిన పొరపాటుకు ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని వైద్యులు సూచిస్తున్నారు.

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపీలు:-** పదవ తరగతి కూడా పూర్తి చేసి ఉండరు ఓ ఆర్ ఎం పి దగ్గర ప్రాక్టీస్ చేసి అరకొరకు మందుల పేర్లు తెలుసుకొని సంపాదనే ధ్యేయంగా ఆర్ఎంపీలు పుట్టుకొస్తున్నారనీ, సీనియర్ జూనియర్ ఆర్.ఎం.పి ల వల్ల రోగుల ప్రాణాలు గాలిలో కలిసి పోవాల్సిందేనా? అన్న ప్రశ్నలు రోగుల మందిని తొలిచి వేస్తున్నాయి. ఈ విషయంపై ఆదోని డిప్యూటీ డిఎం%డ%హెచ్వో ఇన్చార్జ్ బాలమురళిని వివరణ కోరగా ఆర్ఎంపీలు వైద్యం చేయరాదనీ, ప్రథమ చికిత్స చేయాలన్నారు. వైద్యం చేసే వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**సిఐటియు జిల్లా కార్యదర్శి నారాయణస్వామి:-** ఆర్ఎంపీల వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంది, పుట్టగొడుగుల పుట్టుకొస్తూ త్వరగా రోగికి నయం అయితే తమ దగ్గరికి వస్తారని అధిక మోతాదులు గల యాంటీబయోటిక్స్ మందులు అలవాటు చేస్తున్న ఆర్ఎంపీ లపై జిల్లా వైద్య అధికారులు చర్యలు చేపట్టకపోతే సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన
# పండుగ క్రిస్టమస్

**జిల్లా జనసేన అధ్యక్షుడు ఉదయభాను**

**జగ్గయ్యపేట డిసెంబర్25 సూర్యన్యూస్** క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం, క్రిస్టియన్ పేటలో ఏర్పాటు చేసిన పశువుల పాకలను ఎన్టీఆర్ జిల్లా జనసేన



పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సందర్శించి కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధ్బంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రపంచంలో క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ అత్యంత పవిత్రమైన పండుగ క్రిస్టమస్ పండుగ అని,కరుణ,ప్రేమ,దాతృత్వం,త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు అని అన్నారు,మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని అన్నారు. అనంతరం తోట బజార్ నందు జనసేన పార్టీ నాయకులు సోమవరపు నాగమల్లేశ్వరరావు (అడితి బాబు) ఏర్పాటుచేసిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, మున్సిపల్ కౌన్సిలర్లు పాకలపాటి దేవిడ్ రాజు, కొలగాని రాము, జనసేన నాయకులు ముత్యాల జార్జి, అల్లూరి భాస్కర రావు, చారుగుండ్ల కొండా, గోగిశెట్టి మహేశ్వరరావు, చిట్టిపోతుల సత్యనారాయణ, మాదాల వీరయ్య చౌదరి, నల్లపునేని వెంకట నారాయణ, ఆవాల భవానీ ప్రసాద్, సామినేని లక్ష్మి నారాయణ, రాంబాబు, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కె సి ఎన్ ట్రస్టు సేవలో...రక్త దాన శిబిరం
# విశేష స్పందన

**పాడేరు డిశంబర్ 25 సూర్య న్యూస్:** అల్లూరి సీతారామ రాజు జిల్లా కేంద్రం లో కె సి ఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలో భాగంగా శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డాక్టర్ తమర్భ. నర్సింగరావు నేతృత్వంలోని బుధవారం రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. కాగా కొట్టగుల్లి. చిట్టినాయుడు 13 వ వర్ధంతి పురస్కరించుకొని శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ








సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి .భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... తన తండ్రి చిట్టి నాయుడు13వ వర్ధంతి సందర్భంగా సేవలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని, అన్నారు. యువకులు ఉత్సాహవంతులు విరివిగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మరింత రక్తపు నిలవాలని పెంచేందుకు స్థానిక ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు . రక్తదాతలకు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తమర్భ. నర్సింగరావు, డాక్టర్ రాఘవేంద్ర, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కోశాధికారి పి సూర్య రావు, సభ్యులు వి జయలక్ష్మి, టి. ప్రసాద్ నాయుడు, జిల్లా కోఆర్డినేటర్ వి. లోహితస్, కొట్టగుల్లి కుటుంబ సభ్యులు కె.సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరాలయం విశిష్టత

**కడప డిసెంబర్ 25 సూర్య న్యూస్:** దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరాలయం ఆంధ్రప్రదేశ్, వైఎస్ఆర్ జిల్లా, కడప







నగరంలోగల చారిత్రక దేవాలయం. ఈ దేవాలయం కడప నగర పరిధిలోని "దేవుని కడప" అనే ప్రాంతంలో ఉంది. 2004లో కడప కార్పొరేషన్లో కలవక ముందు "దేవుని కడప" అనేది ఒక చిన్న గ్రామం. అది "పాత కడప" అనే రెవెన్యూ గ్రామ పరిధిలో ఉండేది. ప్రస్తుతం దేవుని కడపతో సహా పాత కడప రెవెన్యూ గ్రామం మొత్తం నగరపాలకసంస్థ పరిధిలో ఉంది.

**తిరుమల తొలి గడప దేవుని కడప..** ఏడుకొండల వేంకశ్వరునికి ప్రతిబింబంలా కనిపించే స్వామి దేవుని కడపలో వెలసిన శ్రీలక్ష్మీప్రసన్న వేంకటేశ్వరుడు. ఈ గుడిలో ఒక మందిరంలో వేంకటేశ్వరుడు, ఎడమ వైపు మందిరంలో శ్రీ మహాలక్ష్మి ఉన్నారు. మాఘ శుద్ధ పాడ్యమి నుండి సప్తమి (రథసప్తమి) వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. సప్తమి రోజు రథోత్సవం జరుగుతుంది. ఆనాడు వేలాది మంది భక్తులు పాల్గొంటారు. తిరుమల వరాహ క్షేత్రం కాగా ఇది హనుమ క్షేత్రం. గర్భగుడి వెనుకవైపు ఇక్కడి క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామి విగ్రహముంది. సాధారణంగా ఎక్కడైనా వినాయకుని విగ్రహానికి అడ్డనామాలు ఉంటాయి. వాటికి భిన్నంగా ఇక్కడ నృత్య గణపతికి నిలువు నామాలుంటాయి. దేవుని కడపలో ఇంకా సోమేశ్వరాలయం, దుర్గాలయం, ఆంజనేయ మందిరం ఉన్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించిన కళ్యాణ మంటపముంది. ఆలయ ప్రాంగణంలో ఆండాళమ్మ, విష్వక్సేన, పద్మావతి అమ్మవారు, శంఖ చక్ర ధ్వజ గరుడ ఆళ్వారు, హన్మత్ పెరుమాళ్ళు, నృత్య గణపతి తదితర దేవీ దేవతలు కొలువై ఉన్నారు. అలాగే కంచి తరహాలో ఇక్కడ కూడా ఆలయ మండప పైభాగంలో రాతి బల్లులు ఉండటం విశేషం. పాపనివారణ కోసం భక్తులు ఆ బల్లుల్ని తాకుతారు. ఈ గుడిలో విష్వక్సేన మందిరం, నాగుల విగ్రహాలు, ఆండాళ్ మందిరం, శమీ వృక్షం, ఆళ్వార్ల సన్నిధి, కళ్యాణ మంటపం, ఆలయం వెలుపల పుష్కరిణి, అద్దాల మందిరం చూడదగినవి.

## యురేనియం ఎఫెక్ట్‌తో పైపులకు రంధ్రాలు

**వేముల డిసెంబర్ 25 సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గం పరిధిలోని వేముల మండలంలో,గత కొన్ని సంవత్సరాలుగా, యురోనియం ప్రాజెక్టు నుంచి వచ్చే విష





ద్రవ్యాలను తిరిగి భూమిలోకి పంపించడం వల్ల భూమి మొత్తం కలుషితమై, అక్కడి చుట్టుపక్క ప్రజలు వింత వింత వ్యాధులకు గురవుతున్నారు. ఒక రైతు తన పొలంలోని బోరు బావిలోకి ఉన్న పైపులకు రంధ్రాలు పడ్డాయని, వేముల మండలం గొందిపల్లి గ్రామానికి చెందిన రైతు రవీంద్రారెడ్డి వాపోయారు. బుధవారం ఆయన ఒక వీడియో ద్వారా తన ఆవేదనను వ్యక్తం చేశారు తన పొలానికి చెందిన బోరుకు రెండు సంవత్సరాల కిందట కొత్త పైపులు తెచ్చి వేశారు 20 సంవత్సరాలు ఉండవలసిన పైపులు యురోనియం వల్లన కేవలం రెండు సంవత్సరాలకే తుప్పు పడుతున్నాయని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉదారత చాటుకుంటున్న పోలీస్ కృష్ణమూర్తి




**పార్వతీపురం డిసెంబర్25 సూర్య న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా, బలిజిపేట పోలీసు స్టేషన్ లో హెూంగార్డ్ గా విధులు నిర్వర్తించిన భూరి నారాయన స్వామి (హెచ్.సి 516) ఇటీవలే మృతి చెందారు. ఈ మేరకు బుధవారం క్రిస్టమస్ పండుగ సందర్భంగా ఆయన సతీమణి భూరి శారద కు పార్వతీపురం పట్టణ సిఐ కె. మురళీధర్ , ఎస్ఐ ఎం. గోవింద సమక్షంలో టౌన్ పోలీస్ స్టేషన్లో వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొమిరి. కృష్ణమూర్తి రూ.5000 నగదు మరియు బట్టలు అందజేశారు. అలాగే పార్వతీపురం పట్టణంలోని పలువురు వృద్ధులుకు, దివ్యాంగులకు ,మహిళలుకు రగ్గులు , స్టీలు గ్లాసులు అందజేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా

## ఘన నివాళి

**నెల్లూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** నగరంలోని, విఆర్సీ సెంటర్ ముత్తుకూరు బస్టాండ్ వద్ద దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు బిజెపి




మండల అధ్యక్షుడు చిలకపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో మరపురాని నేత, మహా నాయకుడు అటల్ బిహారీ వాజపేయి జయంతి. ఆయన తన అద్భుతమైన నాయకత్వంతో భారతదేశాన్ని గర్వించే దేశంగా మార్చారనీ,. కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా కవి, పాత్రికేయుడిగా కూడా తన ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పారన్నారు.భారతీయ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ చదువుకునే రోజుల్లోనే ఆర్ఎస్ఎస్‌లో చేరి, అక్కడి నుంచి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారనీ, అద్భుతమైన వక్తగా ప్రజల మనసులు గెలుచుకున్న ఆయన ప్రత్యర్థి పార్టీలు కూడా అభిమానించేవారన్నారు, అణుపరీక్షలతో భారతదేశ ఖ్యాతిని నిలిపిన నాయకుడు అటల్‌జీ 1998లో రెండోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత, ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తూ అణుపరీక్షలు నిర్వహించి,. అత్యంత గోప్యంగా, విజయవంతంగా చేపట్టిన ఈ అణుపరీక్షలతో భారతదేశం అణ్వాయుధ దేశాల జాబితాలో చోటు దక్కించుకుందన్నారు. ఈ ఘనకార్యంతో భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా గౌరవం పెరిగింది అన్నారు.రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి మాట్లాడుతూ కవి, ప్రసంగకర్త, విశిష్ట సేవల చిహ్నం 1977లో విదేశాంగ మంత్రిగా ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించి చరిత్ర సృష్టించారు. ఇది భారతీయ భాషకు గౌరవాన్ని చాటిచెప్పే కీలక ఘట్టమన్నారు. ఆయనకు 1992లో పద్మవిభూషణ్ అవార్డు, 2015లో భారతరత్న అవార్డు,2018 ఆగస్టు 16న, 93 సంవత్సరాల వయసులో ఆయన కన్నుమూశారు. కానీ, ఆయన ఆశయాలు, నాయకత్వం ఎప్పటికీ భారతదేశానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముసునూరు సుబ్బారావు, బిజెపి సీనియర్ నాయకులు నారాయణరెడ్డి మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఘంటా విజయ్ శ్రీ కిరణ్ సత్యనారాయణ అలాగరాజా, హరి, తదితరులు పాల్గొన్నారు.

### హెూళగుందలో ఘనంగా మాజీ ప్రధాని....

## అటల్ బిహారీ వాజపేయి 100వ జన్మదిన వేడుకలు

**హెూళగుంద డిసెంబర్ 25 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రైవేటు సిద్ధార్థ ఆంగ్ల మాధ్యమ పాఠశాల నందు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఏబీఎన్.



ప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్పేయి 100వ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాజపేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానంద మాట్లాడుతూ వాజపేయి 1924 డిసెంబర్ 25న గ్వాలియర్లో జన్మించి,ఉన్నత చదువులు చదివి ఒక భారతీయ రాజకీయ నాయకుడిగా ,రాజనీతిజ్ఞుడిగా, మరియు కవి, రచయితగా ఉంటూ భారత ప్రధానమంత్రిగా పనిచేసిన మహనీయుడని అన్నారు.అంతేకాకుండా వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడే కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై విజయం సాధించడం జరిగిందని అన్నారు . అందుకే ఆయనకు భారతరత్న మరియు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు ఇచ్చి భారత ప్రభుత్వం సత్కరించడం జరిగిందన్నారు . అంతేకాకుండా వాజ్పేయి బిజెపి పార్టీ అభివృద్ధికి కూడా ఎంతో కృషిచేశారని ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బూతు కమిటీ మరియు మండల కమిటీకి చెందినటువంటి మండల వైస్ ప్రెసిడెంట్ జాంటి వీరేష్ , మండల ప్రధాన కార్యదర్శులు మహేష్ ,ఉలిగన్న, శివరాజ్ , చిన్నహ్యా ట బూత్ కమిటీ అధ్యక్షులు దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# కాషాయి జెండాలతో రెపరెపలాడిన గోకవరం గ్రామం

**భారతీయ జనతా పార్టీలోకి ఆధ్యాత్మికవేత్త కంబాల శ్రీనివాసరావు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, దగ్గుపాటి పురందేశ్వరి...అటల్ బిహారీ వాచ్ పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు ఘన నివాళులు**

**భారీ బహిరంగ సభ వేలాదిగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషుల, కార్యకర్తలు**

**తూర్పుగోదావరి /గోకవరం డిసెంబర్ 25 సూర్య న్యూస్:** కాషాయి జెండాలతో రెపరెపలాడింది. గోకవరంతో పాటు







చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కడ చూసినా కాషాయ జెండాలే దర్శనమిచ్చాయి. ఆధ్యాత్మికవేత, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు భారతీయ జనతా పార్టీలో చేరారు. గోకవరం తంటి కొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో బుధవారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, విశాఖపట్నం ఎమ్మెల్యే, శాసనసభ ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్చార్జ్ సాగి కాశీ విశ్వనాథ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేలుకూరి సూర్యనారాయణ రాజు, రేలంగి శ్రీ దేవి, కోడూరి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ముఖ్య అతిథులందరికీ కంబాల శ్రీనివాసరావు, రామసేన సభ్యులు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తొలిత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాచ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కంబాల శ్రీనివాసరావుకి బిజెపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు అయన అల్లుడు ఎన్నారై పవన్ కుమార్, దళిత నాయకుడు వరసాల ప్రసాద్, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, కట్టా సూర్య ప్రకాష్, కళ్యాణ్, గౌడ్ లక్ష్మి, ఉంగరాల అది విష్ణు, బత్తుల నానాజీ, ట్రాన్స్ జెండర్ సుబ్బా లక్ష్మితో పాటు కనివిని ఎరుగని రీతిలో దళితులు ముస్లింలు, అన్ని వర్గాలకు చెందిన సుమారు 11,000 వేల మంది భారతీయ జనతా పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన





అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తన రామసేన సంస్థ ద్వారా కుల మతాలకతీతంగా పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి, ఆపదలో ఉన్న ఎందరికో సహాయ సహకారాలు అందించారన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి బీజేపీ పార్టీలో రావడం ఆయనతో పాటు దళిత నాయకుడు వరసాల ప్రసాద్, రామసేన సభ్యులు, చేరడం శుభపరిణామం అన్నారు. కంబాల శ్రీనివాసరావు చేరికతో ఈ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. పార్టీని ముందుకు తీసుకువెళ్లడానికి శక్తి వచనలేకుండా కృషి చేయాలని కోరారు. వాజ్ పేయి తన జీవితంలో అంచలేంచలుగా పైకి ఎదగారన్నారు. ప్రజా జీవితంలోకి వచ్చే ప్రతి ఒక్కరు, వాజ్ పేయి జీవన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలు, వారి అడుగుజాడల్లో నడిస్తే అప్పుడే వారికి మనమిచ్చే గొప్ప నివాళులు అన్నారు. ఆనాడు అటల్ బిహారీ వాచ్ పేయి భారతదేశానికి సంబంధించిన అనేక సమస్యలను పార్లమెంటులలో లేవనెత్తే వరన్నారు. టెలి కమ్యూనికేషన్, డిజిటల్ ఇండియా అభివృద్ధి చెందడానికి ఆనాడు పునాదులు వేసినది, అటల్ బిహారీ వాజ్ పేయి మాత్రమే అన్నారు. వాజ్ పేయి శతక జయంతి వేడుక రోజున కంబాల శ్రీనివాసరావు పార్టీలో చేరటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు కొన్ని నెలల నుంచి బీజేపీ పార్టీలోకి రావాలని ప్రయత్నిస్తున్న, కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చిందని, ఈరోజు క్రీస్తు, అలాగే అటల్ బిహారీ వాజ్ పేయి పుట్టిన రోజునా అనేక మంది పెద్దలు, వేలాదిమంది సమక్షంలో, ఒక పండగ వాతావరణంలో కంబాల శ్రీనివాసరావు పార్టీలో చేరడం చాలా గొప్ప విషయంన్నారు. భారతీయ జనతా పార్టీ ఒక రాజకీయ వ్యవస్థగా భావించకుండా దేశాన్ని నిర్దేశించే పార్టీగా భావించి పార్టీలోకి రావడం గొప్ప చారిత్రక విషయం అన్నారు. నరేంద్ర మోడీ మన దేశాన్ని ప్రపంచ దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలని కృషి చేస్తున్నారన్నారు. అనంతరం కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థను స్థాపించి కుల మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు, నిర్వహించి ఆపదలు ఉన్న ఎంతో మందికి, విద్య, వైద్య ఆర్థికంగా సహాయ సహకరాలు అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తాను ఒక్కడినే ముప్పై వేలు బీజేపీ సభ్యత్వాలను చేయించడం జరిగిందన్నారు. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని సూర్తిగా తీసుకుని రాజకీయలోకి రావడం జరిగిందిన్నారు. మతం ఒక జీవన విధానం అని, మతాన్ని దేవుడిగా మార్చి విద్రోహశక్తులు కుట్రలు పన్నుతున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో అన్ని మతాలవారు సురక్షితంగా ఉండటానికి కారణం బీజేపీ పార్టీ, నరేంద్ర మోడీయే కారణమన్నారు. బీజేపీ పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అన్నారు. పార్టీ అధిష్టానం తనకే ఏ బాధ్యత అప్పగించిన శిరసావహించి పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రావూరి సుధా, పెద్దిరెడ్డి రవికిరణ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, బిజెపి మండల కన్వీనర్ సత్తి వెంకట రెడ్డి రామసేన సభ్యులు డాక్టర్ వల్లూరు జగన్నాధర శర్మ, పలు మండల, గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే -డ్రైడే అంటే ఇదేనా..!

### దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీ కాలువలు..!

**అపరిశుభ్రంగా కాలనీ పరిసరాలు..పారని డ్రైనేజీ మురుగునీరు..!**

**స్పందించని అధికారులు..!**

**మహానంది డిసెంబర్ 25సూర్య న్యూస్:** మహానంది గ్రామం పార్వతిపురం కాలనీలో డ్రైనేజీ కాలువలు చెత్తాచెదారంతో నిండి ముందుకు సాగే విధంగా లేకపోవడంతో, దుర్గంధం వెదజల్లుతుందని అక్కడి స్థానికులు తెలిపారు. దీంతో దోమలకు, పందులకు





ఆవాసాలుగా మారి, స్థానికులు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించకపోవడంతో, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ మురుగు కాలువలు పందులప నిలయాలుగా మారాయిపారిశుధ్యం లోపించి, దోమలు వృద్ధిచెంది, ప్రజలు రోగాల బారిన పడుతున్నామని, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ మురుగునీరు రోడ్లపై పారుతూ,కాలువలో మురుగు నిలిచి ఉండటంతో దుర్వాసనవస్తోందన్నారు.చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో దుర్గంధం వెదజల్లుతూ దోమల బెడద తీవ్రమైందని తెలిపారు.గత నెల రోజులుగా అధికారులకు తెలిపిన స్పందించడం లేదని, ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### హైదరాబాదీలు సుమారు

## 1.57 కోట్ల బిర్యానీ ఆర్డర్లు


**తెలంగాణ స్టేట్ బ్యూరో డిసెంబర్ 25సూర్య న్యూస్** హైదరాబాదీలకు లవ్ ఆఫ్ బిర్యానీ ఈ ఏడాది పీక్స్‌కి చేరిందని చెప్పొచ్చు. 'హౌ హైదరాబాద్ స్విగ్గిడ్' నివేదికలో పలు ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి.2024లో హైదరాబాదీలు సుమారు 1.57 కోట్ల బిర్యానీ ఆర్డర్లు చేయగా.. ప్రతి నిమిషానికి 34 బిర్యానీలను ఆర్డర్ చేసినట్టు తెలిపింది. అటు హైదరా బాదీల ఫేవరెట్ స్వీటుగా 'డబుల్ కా మీటా' నిలిచింది.ఇక చికెన్ బిర్యానీల విషయానికొస్తే.. 2024లో హైదరాబా ద్‌లో ఏకంగా 97.21 లక్షల



చికెన్ బిర్యానీ ప్లేట్లు ఆర్డర్ అయ్యాయి. అంటే ప్రతి ఒక్క నిమిషానికి 21 చికెన్ బిర్యానీలు ఆర్డర్ చేశారు. అలాగే ఓ ఫుడ్డీ 60 బిర్యానీల కోసం ఒకే ఆర్డర్‌లో రూ.18,840 వెచ్చించాడట. అలాగే ఈ ఏడాది స్విగ్గీలో మొత్తం 4,46,000 చికెన్ బిర్యానీలను ఆర్డర్ చేశారు. అటు టీ20 ప్రపంచకప్ సమయంలో 8,69,000 ప్లేట్ల చికెన్ బిర్యానీని లాగించారు.ఇక హైదరాబాదీల బ్రేక్‌ఫాస్ట్ విషయానికొస్తే.. వారు దోశలను ఎక్కువగా ఇష్టపడుతున్నారని, అందులోనూ ఉల్లిదోశపై ఎక్కువగా మక్కువ చూపుతున్నారని ఫుడ్ డెలివరీ ఫ్లాట్‌ఫార్మ్ స్విగ్గీ తెలిపింది. దేశంలో ఉదయం పూట ఎక్కువగా దోశను ఆర్డర్ చేసింది హైదరాబాద్ వాసులే అని తేలింది. ఆనియన్ దోశలు అటుంచితే.. సాదాసీదా దోశలు కూడా ఈ ఏడాది ఏకంగా 17.54 లక్షల ఆర్డర్లు జరిగాయి.

## దినేష్ పెళ్లికి హాజరైన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి

**పామిడి డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** మండల కత్రిమల గ్రామ సర్వేయర్ గా పనిచేస్తున్న దినేష్ వివాహంలో పాల్గొని వధూవరులని కత్రిమల చెన్నకేశవరెడ్డి ఆశీర్వదించారు విరి తోపాటు పామిడి పట్టణానికి చెందిన సింహాద్రి వివాహ వేడుకల పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు . మన కుటుంబ సభ్యులు కత్తిరిమల చెన్నకేశవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు చెన్నకేశవరెడ్డి మాట్లాడుతున్న నాకెందుకు ధన్యవాదాలు మనమందరం ఒకే కుటుంబ




సభ్యులు లాంటి వారు ఇక్కడికి రావడం నా బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కత్రిమల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి , బ్రహ్మానంద రెడ్డి, రజాక్ , సాలెహ, మహేష్ రెడ్డి, పురంధ రెడ్డి , కృష్ణారెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రానిక్ మీడియా పెనుకొండ నియోజకవర్గం అధ్యక్షులు టీవీ5 మధు మోహన్

**పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన పాత్రికేయులు**

**సోమందేపల్లి డిసెంబర్ 25 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పాత్రికేయుల సమక్షంలో పెనుకొండ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు టీవీ5 పాలఏకరి మధుమోహన్ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే





అభ్యర్థి యు డి కుల్లాయప్ప,నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అరుణ్ కుమార్, టీవీ9రిపోర్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు జాకీర్ హుస్సేన్, వార్త విలేఖరి శ్రీనివాసులు, మురళీధర్ నాయుడు, సూర్య వెలుగు పత్రికా విలేకరి శ్రీనివాసులు, స్వతంత్ర విలేఖరి సురేష్,మంగలి వెంకటేష్, పోసా గోపాల్, వి5 విలేకరి శ్రీనివాసులు, సివిఎన్ రిపోర్టర్ రామాంజనేయులు, బి ఆర్ కె రిపోర్టర్ రాఘవేంద్ర గుప్తా,పెద్ద ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# కూటమి ప్రభుత్వానికి మెండుగా క్రీస్తు ఆశీస్సులు

## ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట డిసెంబర్ 25 సూర్యన్యూస్ :** కూటమి ప్రభుత్వానికి యేసు క్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు. షేర్ మహమ్మద్ పేట గ్రామం సాయిబాబా గుడి క్రాస్ రోడ్ సమీపంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గెలిలియో బాప్టిస్ట్ మినిస్ట్రీస్ చర్చ్ నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హాజరయ్యి ప్రత్యేక ప్రార్ధనలు చేసి క్రిస్మస్ కేకు ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోని చాలా దేశాలలో అత్యంత వైభవంగా జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో



పవిత్రంగా భావిస్తారని, జీసస్ కరుణామయుడుగా, దయామయుడుగా ఆయన క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నాడని అన్నారు. ఆ యేసు ప్రభువు ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కూడా ఆ ప్రభువు ఆశీస్సులు ఉండా లని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో సంఘస్తులు, షేర్ మహమ్మద్ పేట గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న వైఎస్ జగన్

**పులివెందుల డిసెంబర్25 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలోని వివిధ చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి



వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు పులివెందుల పట్టణం లోని సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఉదయం 8.45 గంటల నుండి 11.00 గంటల వరకు తల్లి వైయస్ విజయలక్ష్మి , సతీమణి వైయస్ భారతి మరియు వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్య పథము వైపు నడవాలని, కరుణామయుని ఆశీస్సులు అందరికీ అందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, అంజాద్ భాష, కోరుముట్ల శ్రీనివాసులు, వైయస్ కుటుంబ సభ్యులు వైఎస్ ప్రకాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, వైఎస్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ప్రజాప్రతినిధులు, చర్చి పాస్టర్స్ పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో


# క్రిస్మస్ వేడుకలు






**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆ ధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమ, కరుణ, మానవత్వాన్ని ప్రపంచానికి పంచిన ఆ యేసు జన్మ దిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి ఈ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు








**సి.బెళగల్ డిసెంబర్ 25 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఇనగండ్ల గ్రామంలో స్థానిక స్టాంటన్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సంఘ కాపరి సీమోను, సంఘ పెద్దలు, విశ్వాసులు కలిసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సంఘ కాపరి సీమోను మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకను అనగా క్రిస్మస్ పండుగను జరుపుకుంటామని ,ప్రభువు చీకటి నుండి మనలను వెలుగులోనికి నడిపించాడని,మన యొక్క రోత గలిగిన హృదయాలను, పరిమళం వాసన చేయుటకు ఏసుక్రీస్తు మానవునిగా జన్మించాడని, ప్రభువు యొక్క బోధన, మాటలు, జాలి దయ, కరుణ, గుణాలు ఆచరణీయమని, అలాంటి గుణాలు మనం కూడా కలిగి ఉండాలని సంఘ విశ్వాసులకు బోధించారు.

# పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన కొండ్రెడ్డి

### క్రిస్మస్ సందర్భంగా భారీ అన్నదానం

**నెల్లూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో





నెల్లూరు నగరంలోని 32వ డివిజన్ వెంగళరావు నగర్ పార్కు సమీపంలో నిర్వహించిన క్రిస్మస్ మహోత్సవ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిగారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ సందర్భంగా వెంగల్ రావు నగర్ పార్కు సమీపంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని కొండ్రెడ్డి రంగారెడ్డిగారు ప్రారంభించారు. అదేవిధంగా ఆ ప్రాంతంలోని పేద ప్రజలకు మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్యతో కలిసి వస్త్రాలను ఆయన పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ లోక రక్షకుడైన ఏసుప్రభువు శాంతి, కరుణ, ప్రేమ, సమాధానాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్కరు క్రీస్తుయేసు చూపించిన మంచి మార్గాలలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్యను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నరసింహులు గౌడ్, స్వర్ణ ప్రసాద్, కార్యా నవీన్, దార్ల రమేష్, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసునాయుడు, మురళీకృష్ణరాజు, బెల్లంకొండ వెంకయ్య, అల్లాబక్షు, ముత్తంగి రామయ్య, మాలమహానాడు నెల్లూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షులు బల్లి వెంకయ్య, జాన్ పీటర్, కట్టేటి మోహన్ కృష్ణ, 32, 33వ డివిజన్స్ ప్రజలు పాల్గొన్నారు.

### గోరంట్లలో ఘనంగా...

# అటల్ బిహారీ వాజపేయి జయంతి

**గోరంట్ల డిసెంబర్25 సూర్య న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం శేఖర్ నాయకత్వంలో గోరంట్ల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం



ఘనంగా భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి శత జయంతి సుపరిపాలన దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ వాజ్పేయి తన అద్భుతమైన నాయకత్వంలో భారతదేశాన్ని గర్వించే విధంగా పరిపాలించారని, అలాగే రాజకీయ నాయకుడి గానే కాకుండా ఒక పాత్రికేయుడుగా కూడా తన ప్రతిభను చాటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మేదర శ్రీనివాసులు, బోయ లక్ష్మీనారాయణ, నాగరాజు యాదవ్,వెంకటాచలం, లక్ష్మీనరసి, లక్ష్మీ దేవమ్మ ,బాలకృష్ణ,శంకర్, అశోక్,వడలు చంద్ర రెడ్డి, జెకె జగన్, నరసింహులు, విజయకుమార్ రెడ్డి,వెంకటేష్,గొల్ల కిష్టప్ప, ఆదినారాయణ, అరవిందు,కృష్ణ నాయక్, జయరాం నాయక్, రవికుమార్, కళ్యాణ్, జయరాం నాయక్, నాగేంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ ప్రధానమంత్రి

# జయంతి వేడుకలు

**దేవనకొండ డిసెంబర్ 25 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి గారి శతజయంతి వేడుకలు స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష్ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి భారతరత్న గ్రహీత అటల్ బిహారీ వాజపేయి శత జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ రాజకీయ దృక్పథాన్ని గణనీయంగా మారుస్తూ, దేశం కోసం చేసిన అమూల్యమైన సేవలను గుర్తిస్తూ భారత పరివర్తన రూపశిల్పి గా అభివర్ణించారు. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి మండల అధ్యక్షుడు బోడ రవికుమార్ , జనసేన నాయకులు ఉచ్చిరప్ప,మాజీ సైనికులు రామాంజనేయులు మండల కూటమి నాయకులు , వార్డు మెంబర్స్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో గురువారం 20 గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**కర్నూలు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** జిల్లాలో గురువారం 20 ఆ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలంలోని పెద్ద మర్రివీడు గ్రామం, నందవరం మండలంలోని జోహారపురం గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని కందనాతి గ్రామం,కోసగి మండలం లోని సజ్జలగూడెం గ్రామం, కౌతాళం మండలంలోని పోడలకుంట గ్రామం,మంత్రాలయం మండలంలోని బసాపురం గ్రామం, ఆదోని మండలంలోని కపటి గ్రామం, కోసగి మండలం లోని ఎండపల్లి గ్రామం, హొాలగుంద మండలంలోని హొాళగుంద గ్రామం, కౌతాళం మండలంలోని మదిరి గ్రామం. కర్నూలు రెవెన్యూ డివిజన్లో ని ఓర్వకల్లు మండలంలోని తిప్పయ్య పల్లి గ్రామం, కల్లూరు మండలంలోని బస్తిపాడు గ్రామం, వెల్దుర్తి మండలం లో నర్లాపురం గ్రామం, కర్నూలు రూరల్ లోని ఎదురూరు గ్రామం,పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని తుగ్గలి మండలంలోని తుగ్గలి గ్రామం, ఆలూరు మండలంలోని కమ్మరిచేడు గ్రామం, చిప్పగిరి మండలంలోని ఖాజాపురం గ్రామం,ఆస్పరి మండలంలోని తురువగల్ గ్రామం,హాలహర్వి మండలంలోని గుల్యం గ్రామం, జె కొసల్లి గ్రామం,లలో మొత్తము 20 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.

### జిల్లా అధ్యక్షుడు దుర్గారావుకి...

# ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ పరామర్శ

**తాళ్ళపూడి డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తల్లి దున్నా వీరమ్మ (102) శుక్రవారం రాత్రి మరణించారు ఈ సమాచారం



మేరకు ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, రాష్ట్ర కార్య దర్శి బి ఏ. సాల్మన్ రాజు, ఉపాధ్యాయ పత్రి కా సంపాదకులు షేక్ జిలాని, ఏలూరు జిల్లా కార్యదర్శి కె ఎన్ రమ తదితరులు దుర్గారావును పైడిమెట్టలో వారి గృహంలో పరామర్శించి దుర్గారావు తల్లికి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ తమ తల్లి ఉపాధ్యాయ ఉద్యమానికి మంచి నాయకుణ్ణి అందించారని, దుర్గారావు ఉద్యమంలో ఉంటూనే తల్లి పట్ల శ్రద్ధ కలిగి ఉండడం ఆయనకు గొప్ప దీవెనలు అని అన్నారు ఇటీవల పెద్దమ్మ ను కోల్పోయిన దుర్గారావు మరియు ఆయన సతీమణిని కూడా ధైర్యంగా ఉండాలని అన్నారు తన కుటుంబాన్ని పరామర్శించిన ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీకి దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు .

# క్రీస్తు మార్గం అనుసరణీయం

### వైసీపీ నేత తన్నీరు

**జగ్గయ్యపేట డిసెంబర్25 సూర్యన్యూస్** మండలంలోని జ యంతిపురం గ్రామంలో ఆమోద ఇండస్ట్రీ అధినేత కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్



వేడుకల్లో, ప్రత్యేకమైన ప్రార్ధనలో వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ క్రీస్తు దేవుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని అన్నారు. ఏసు క్రీస్తు నీతి, న్యాయ స్థాపన కోసం దేవుడిగా ఉండి మానవ రూపము ధరించి రెండు వేల సంవత్సరాల క్రితం ఈ భూమి మీదకి నిరుపేదగా జన్మించాడని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరు రవి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, రాష్ట్ర మైనింగ్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, బలుసుపాడు సర్పంచ్ సూరిబాబు, గోగుల వెంకయ్య, గంగొల్లి వినోద్, వివిధ అనుబంధ విభాగాల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలను అనుసరించాలి: ఎమ్మెల్యే

**కొవ్వూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** క్రీస్తు బోధనలను ఆచరిస్తూ ప్రతీ ఒక్కరూ సేవా మార్గంలో నడుచుకోవాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు బుధవారం కొవ్వూరు లూథరన్ చర్చిలోని క్రిస్మస్ వేడుకల్లో



ఎమ్మెల్యే ముప్పిడి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు భావన రత్నకుమారి, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, పెనుమాక జయరాజు పాల్గొన్నారు .

# ఐక్యతతో ముందుకు సాగితేనే బలిజ జాతి అభివృద్ధి సాధ్యం

## మహనీయుల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు విస్తృతం చేద్దాం ...రోపా ఆధ్వర్యంలో బలిజ, కాపు మహనీయుల స్మృతి సభ

**కర్నూలు డిసెంబర్ 25సూర్య న్యూస్** ఐక్యతతో ముందుకు సాగితేనే బలిజ జాతి అభివృద్ధి సాధ్యమని, ఎక్కడ ఉన్నా మన సంఘీయుడిని ఆదరించి పరస్పర సహకారం అందించుకోవాలని సంఘ పెద్దలు వినుకోట నాగేశ్వర్ రావు ,భాస్కర బాబు , రిటైర్డ్ ఎంవిఐ కోనేటి చంద్రబాబు , రిటైర్డ్ ఎస్పీ ఐ వెంకటేష్ , రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ రామ్ నాథ్ ,డివిజనల్ ఇంజనీర్స్ మర్రి రమేష్ బాబు ,మలిశెట్టి దివాకర్ రావు , కెడిసిసి జనరల్ మేనేజర్ రామాంజినేయులు ,రైటర్డ్ ఎంఆర్ఓ బిఎ శ్రీనివాస రావు అన్నారు. స్థానిక కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్ సాయి వసంత్ కాంప్లెక్స్ నందు రాయల అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రోపా కార్యాలయంలో బలిజ, కాపు మహనీయుల స్మృతి సభను రోపా అధ్యక్ష కార్యదర్శులు చింతలపల్లి రామ కృష్ణ, కోనేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అతిథులు మహనీయులు శ్రీ మిరియాల వెంకటరావు, వంగవీటి మోహన రంగా, కైకాల సత్యనారాయణ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిరియాల వెంకటరావు, వంగవీటి మోహన రంగా, కైకాల సత్యనారాయణ కాపు, తెలగ,బలిజ, ఒంటరి, మున్నూరు కాపు జాతి ఔన్నత్యానికి ఎంతగానో పాటు పడ్డారని, వారి



స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని తెలిపారు. మహనీయులు చూపిన బాటలో నడుస్తూ మన జాతి ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి కోసం కృషి చేస్తూ యావత్తు సమాజ శ్రేయస్సు కోసం పాటు పడలన్నారు. ఈ కార్యక్రమంలో రోపా మరియు బలిజ సంఘ ప్రతి నిధులు అంచ పెద్ద స్వామి, వడ్ల శ్రీకాంత్, జి రంగనాయకులు, బుర్రా చంద్ర మోహన్, గన్నపురెడ్డి శ్రీనివాస రావు, గౌతమ్ కృష్ణ, జె శ్రీనివాసులు, తుళువ గోపాల్, మధు సూదన రావు, అమరం నరసింహ రెడ్డి, జగన్, గిరి బాబు, మురళీ మోహన్, కొణిదెల శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.సి.యం చర్చిలో...
# సెమీ క్రిస్మస్ క్రిస్మస్ వేడుకలు

**పెడన డిసెంబర్ 25 సూర్య న్యూస్:** పట్టణంలోని ఆర్ సి ఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలను రెవరెండ్ ఫాదర్ ఎన్ జోజప్పఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం



నుండి సెమీ క్రిస్మస్ నిర్వహించి విచారణలోనే చిన్నారి బిడ్డలతో పాటలతో డ్యాన్సులతో వేడుకలు నిర్వహించారు. ఈ వేడు కలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్టును ప్రధానం చేశారు. అనంతరం ముగ్గురు గురువులుచే క్రిస్మస్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీస్తు జన్మ సందేశాన్నిమానవుని యొక్క జీవితం యేసు మార్గంలో నడవాలని, యేసయ్యను విశ్వాసముతో నమ్ముకుంటే ప్రతి ఒక్కరి జీవితంలో మారిపోతుందన్నారు. మీ విశ్వాసమే మన స్వస్థపరస్తుందని, ప్రేమ లేనిదే మీరు ఒక మనిషిని ప్రేమించలేరని, నిన్ను నీవుగా ఎంత ప్రేమించుకుంటావో ఇతరులు కూడా ఆ రీతిగానే ప్రేమించాలని, క్రిస్మస్ సందేశాన్ని దైవజనులతో కలిసి విశ్వాసులకు సందేశాన్ని ఇచ్చారు. పాపుల రక్షణ కొరకై జన్మించిన యేసు క్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని సూచించారు. యేసే మార్గము ,సత్యము, జీవమునై ఉన్నారని ఆయన మాత్రమే ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని ఆయన పాపుల కొరకు ప్రతి ఒక్కరు కొరకు దేవుని ప్రార్థించారు. నిజ దేవుడైన యేసయ్య బోధనలో విని ఆ రీతిగా ప్రతి ఒక్కరు జీవించాలని క్రిస్మస్ సందేశాన్ని భక్తులకు అందించారు.

# ఏడువారాల వెంకన్నకు భక్తులు విరాళం



**ఆత్రేయపురం డిశంబర్ 25సూర్య న్యూస్ :** ఏడు వారాలు వెంటనే భక్తులు విరాళం అందజేశారు. ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవంగా పిలవబడే వెంకటేశ్వర స్వామి ఆలియా అభివృద్ధికి భక్తులు విరాళం అందజేశారు. రావులపాలెం కు చెందిన పడాల వీర్రెడ్డి, కృష్ణవేణి దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి 1,00,116రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఇచ్చి సత్కరించారు.

# 27న కరెంటు బిల్లుల పెంపుపై పోరుబాట



**కొవ్వూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** కొవ్వూరు వైసీపీ ఆధ్వర్యంలో ఈనెల 27న కరెంట్ ఛార్జీల పెంపుపై పోరుబాట నిరసన కార్యక్రమం జరుగు తుందని కొవ్వూరు నియోజకవర్గం ఇన్ చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు మంగళవారం చాగల్లులోని శ్రీకృష్ణదేవ రాయ కళ్యాణ మండపంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుబాట నిరసన కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావాలన్నారు .

## చవ్వా అశ్వర్దమ్మ వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు సందర్భంగా
# నిత్యావసర సరుకుల పంపిణీ మరియు అన్నదానం



**యాడికి డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని కోన రోడ్డులో గల చవ్వా అశ్వర్ధమ్మ వృద్ధాశ్రమంలో ముల్లా సయ్యద్ వలి మరియు ఖాసింబి దంపతులు తమ పెళ్లిరోజు సందర్భంగా వృద్ధాశ్రమమును సందర్శించి అనంతరం నిత్యవసర సరుకుల పంపిణీ మరియు అన్నదానం చేశారు. దాత ముల్లా సయ్యద్ వలి మాట్లాడుతూ దానాల లోకెల్లా అన్నదానం గొప్పదని,వృద్ధులకు అన్నదానం చేయడం తనకెంతో సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేపడతానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ముల్లా సయ్యద్ వలి కుటుంబ సభ్యులు ముల్లా ఖాసింబి, ముల్లా గౌసియా, బర్ది లాల్ ఆయిషా బాను, లాల్ వలి, లాల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# చురుకుగా శరవేగంగాసాగుతున్న రోడ్డు పనులు

**చిలమత్తూర్ (రూరల్) డిసెంబర్ 25 సూర్య న్యూస్** పట్టణం లో నడిబడ్డులో ఉన్నటువంటి అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ ఆసుపత్రికి



మరియు వడ్డీచెన్నంపల్లి గ్రామం మీదుగా బైపాస్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ వేస్తున్న నూతన రోడ్డులో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా ప్రజల శ్రేయస్సు కొరకు తారు రోడ్డు నిర్మించడానికి చిలమత్తూరు మండల జడ్పిటిసి అనూష మరియు టిడిపి మండల లీడర్ అయినా నాగరాజు యాదవ్ మరియు ఎంపీటీసీ భర్తనాగరాజ్ స్వామి ఇతరులు కలిసి రోడ్డు పనులలో అడుగడుగునా పరిశీలిస్తూ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయడానికి చేస్తున్న కృషి ప్రతి పనిలోనూ ప్రతి ప్రభుత్వకార్యక్రమంలోనూ ఎంతో చురుకుదనంగా ఆయన పనితీరు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోను ఉంటూ మండల ప్రజల కష్టనష్టాలు తెలుసుకుంటూ చురుకుదనంగా పనిచేస్తున్నటువంటి నాయ కుడు నాగరాజ్ యాదవ్ పట్ల చిలమత్తూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనూష మామ, టిడిపి నాయకుడు నాగరాజ్, యాదవ్ ఎంపీటీసీ భర్త నాగరాజు స్వామి, అప్పన్నపల్లి నారాయణరెడ్డి, చిలమత్తూరు చెరువు ప్రెసిడెంట్ బి శివప్ప, పాతచామలపల్లి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భారతావని గర్వించే రాజకీయ శిఖరం వాజ్ పేయ్

## చిలకలూరిపేట పట్టణంలో ఘనంగా వాజ్ పేయ్ శతజయంతి వేడుకలు
## మాజీ ప్రధాని విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించిన మాజీ మంత్రి

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 25సూర్య న్యూస్ :** స్వతంత్ర భారత చరిత్రలో గొప్ప రాజనీతిజ్ఞుడిగా, భారతావని రక్షణార్థం దేశానికి అణు కవచం తొడిగిన ధీరుడు, ప్రత్యర్థులు సైతం మెచ్చే అజాత శత్రువు, దేశ ప్రజలకు సుపరిపాలన అందించిన దార్శనికుడు, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయ్ అని, అటువంటి మహానీయుని విగ్రహం చిలకలూరిపేట పట్టణంలో ఏర్పాటు చేయడం నియోజక వర్గానికే గర్వకారణమని మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. చిలకలూరిపేట పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఏర్పాటుచేసిన వాజ్ పేయ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. భారతావని గర్వించే రాజకీయ శిఖరం, మచ్చలేని వ్యక్తి, మకుటం లేని మహారాజు, భారతరత్న, కవి, ఉద్రూతలూగించే ప్రసంగాల్లో దిట్ట, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహం చిలకలూరిపేటలో నెలకొల్పడం నియోజకవర్గంతో పాటు రాష్ట్రానికే గర్వకారణమని పుల్లారావు అభిప్రాయ పడ్డారు. నైతిక విలువలకు కట్టుబడి, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం దేశ ప్రధాని పదవిని కేవలం ఒక్క ఓటు తేడాతో తృణప్రాయంగా వదిలేసిన రాజకీయ శిఖరం వాజ్ పేయ్ అని,ప్రోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి సామర్థ్యాలు, శౌర్యప్రతాపాలను ప్రపంచానికి చాటి చెప్పిన ధీరోధాత్తుడని ప్రశంసించారు. టెలికం రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు నాందిపలికి, ప్రజల మధ్య అంతరాలను సాంకేతికంగా తగ్గించడంలో వాజ్ పేయ్ విజయం



సాధించారని,జాతీయ రహదారుల నిర్మాణంలో నూతన సంస్కరణలకు నాందిపలికి దేశఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు వాజ్ పేయ్ అని పుల్లారావు కొనియాడారు. గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గ్రామాలను అనుసంధానిస్తూ దేశవ్యాప్తంగా లక్షల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం వాజ్ పేయ్ హయాంలోనే జరిగిందని,అంగన్ వాడీ కేంద్రాలకు రూపకల్పన చేసి, పేద పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించిన ఘనత కూడా వాజ్ పేయ్ కే దక్కుతుందన్నారు. భారతదేశాన్ని అనుసంధానిస్తూ జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలన్న వాజ్ పేయ్ ఆలోచన వెనక, నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ముందుచూపు ఎంతో ఉందని పుల్లారావు చెప్పారు. నాటి కేంద్రప్రభుత్వంలో కీలక భాగస్వామిగా చంద్రబాబు వ్యవహరించారని, వాజ్ పేయ్ తో తనది ప్రత్యేక అనుబంధమని,దేశ ప్రగతికి ఉపయోగపడే ఎన్నో సూచనలు, సలహాలు ఆ మహానుభావుడికి అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు అంటే వాజ్ పేయ్ కి ఎంతో మక్కువ, ఎనలేని అభిమానమని, ఈ విషయాన్ని బాబు పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారన్నారు. వాజ్ పేయ్ శతజయంతి వేళ చిలకలూరిపేట ప్రధాన కూడలి %చీ.=.ు% కూడలిలో ఆ మహానీయుని విగ్రహం ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని,ఇంత మంచి పనికి చొరవచూపిన బీజేపీ నాయకులు అన్నం శ్రీనివాసరావు తదితరుల్ని, విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన కూటమి పార్టీల నేతలు కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా నన్నారు. కార్యక్రమ నిర్వాహకులు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానాన్ని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బిట్ర వెంకట శివనారాయణ, రొంగల గోపి, కొక్కెర శ్రీనివాస్, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదా శివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమథ్ ఖాన్, కామినేని సాయి బాబు తదితరులు నాయకులున్నారు.

## ఎల్లెల్సీ టీబి బోర్డు చైర్మన్ టిప్పు సుల్తాన్ కలిసినా...
# మండల దూదేకుల సంఘం నాయకులు



**హొళగుంద డిసెంబర్ 25 సూర్య న్యూస్:** మండల కేంద్రములోని దూదేకుల సంఘం నాయకులు ఎంపీటీసీ 2 తనయుడు షేక్షావలి ,వార్డు మెంబర్ ఖాదర్బాషాలు ఎల్లెల్సీ టీబి బోర్డు చైర్మన్ టిప్పు సుల్తాన్ ను కలిసి ఆయనకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం హొళగుంద మండలంలోని ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఎల్లెల్సీ టిబి బోర్డు చైర్మన్ టిప్పుసుల్తాన్ త్వరలోనే ఓ సారి ఎల్లెల్సీ కాలువపై పర్యటించి ఎక్కడెక్కడ ఏయే సమస్యలు తలెత్తుతున్నాయే వాటిని తెలుసుకొని ఆ సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు మహ్మద్ అలి, హచ్చొల్లి మౌలా సాబ్, బదినేహాల్ ఖాదర్ బాషా, హనువాళ్ సుభాన్ సాబ్ ,ఆలంబాషా తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పిన
# ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 25 సూర్య న్యూస్** నందిగామ నియోజకవర్గ ప్రజలకు క్రీస్తు మార్గాన్ని అనుసరించే క్రైస్తవులందరికీ ఆంధ్రప్రదేశ్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే



తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు. యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగరోజు అని వివరించారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా ఏసుక్రీస్తు నిరూపించారని తంగిరాల సౌమ్య చెప్పారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ఏసుప్రభువును ప్రార్థిద్దామని పేర్కొన్నారు. క్షమాగుణం గల నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీలకు రూ. 5 కోట్ల ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వంలో రూ. 70 కోట్ల ఖర్చు చేశామని అన్నారు. మైనార్టీలు, క్రిస్టియన్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. క్రైస్తవుల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి రుణాలకు కూటమి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పర్వదినం క్రిస్మస్ అని అన్నారు. దైవ కుమారుడి త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. లోక రక్షకుడైన ఏసు ప్రభువు రాష్ట్ర ప్రజల అందరి పైన తన చల్లని దీవెనలు ఉండాలన్నారు.

## విజయవంతంగా ముగిసిన
# పైడమ్మ తల్లి జాతర మహోత్సవాలు

**పెడన డిసెంబర్ 25 సూర్య న్యూస్:** గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పైడమ్మ తల్లి జాతర మహోత్సవాలు విజయవంతం గా నిర్వహించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆలయ కార్య నిర్వహణ అధికారి తిక్కిచెట్టి వీర వెంకట మోహన్ రావు తెలియజేశారు. జాతర మహోత్సవాలు ముగింపును పురస్క రించుకుని మంగళవారం రాత్రి అమ్మవారి బ్రహ్మోత్సవం జరిగింది. అమ్మవారిని పురవీధులలో ఊరేగింపుగా బయలుదేరి బుధవారం ఉదయం ఆలయానికి చేరుకోవడం గాని అమ్మవారికి ఉయ్యాల సేవ నిర్వ హించారు. అమ్మవారి ఊరేగింపులో భక్తులు విశేషంగా పాల్గొన్నారు అమ్మవారి దేవాలయానికి చేరుకుని ఉయ్యాల సేవలో పాలుపంచుకున్నారు. అమ్మవారిని ఉయ్యాల సేవ ముగించిన తర్వాత ఆలయంలో యధా స్థానంలో నిలబెట్టారు. చిన్నపిల్లలను అమ్మవారికి ఉయ్యాల సేవలో నిర్వహించిన ఉయ్యాలలో పిల్లలను కూర్చున్న బెట్టి అమ్మవారు ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ఈవో మాట్లాడుతూ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తోపాటు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు, భక్తుల అందరి సహకారంతో జాతర మహోత్సవ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసులకు, తాసిల్దార్ కు, కమిషనర్ కు వారి సహాయ సహకారాలు అందించినందుకు ధన్యవాదాలు తెలుపుకున్నారు. 2025 జనవరి 5 నా భారీ అన్న సమారాధన ఉందని తెలిపారు. ఈ సమారాధనకు భక్తులందరూ విచ్చేసి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పత్తిపాటి జయకృష్ణ, నరసింహారావు ,రంగారావు తదితరులు పాల్గొన్నారు.





## అమ్మవారిని దర్శించుకున్న కర్ణాటక చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్

**పెడన డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** పట్టణంలో ఏం చేసియున్న శ్రీ శ్రీ శ్రీ పైడమ్మ అమ్మవారిని పెడన నివా సులైన సింగరాజు కుటుంబ సభ్యులు జాతర మహోత్సవంలో అమ్మవారి నీ దర్శించుకొనడానికి కర్ణాటక చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సింగరాజు చంద్రశేఖర్, కర్ణాటక స్టేట్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ సింగరాజు ప్రవీణ్, తెలంగాణ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ లకరాజు శ్యాంప్రసాద్ వారి వారి కుటుంబ సభ్యులతో పెడనకు విచ్చేసిఅమ్మవారిని దర్శించు కున్నారు.



# వైయస్సార్ సీపీ పోరుబాట" కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరణ

## 27న జరిగే విద్యుత్ చార్జీల పెంపు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

**నెల్లూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా, డిసెంబర్ 27న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "వైయస్సార్ సీపీ పోరుబాట" కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నూతనంగా ఎంపికైన అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చడం లేదు అని అన్నారు. విద్యుత్ చార్జీలను పెంచబోనని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాడు అని ఇప్పుడు .కూటమి ప్రభుత్వంలో రెండు విడతల్లో ప్రజలపై రూ.15 వేల కోట్ల మేర భారం మోపారున్నారు. చంద్రబాబు కేవలం మాటలు మాత్రమే చెబుతాడు అని ఎద్దేవా చేశారు.పోరుబాట కార్యక్రమం కోసం అనుమతి కోసంపోలీసులకు దరఖాస్తు చేశాం అని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులు పెడుతున్నారు.కేసులకు భయపడం.. ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతాం అని చెప్పారు.2014 నుంచి 19 వరకూ ఎన్నో పోరాటాలు చేశాం.కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు నెల్లూరు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వండి అని పిలుపునిచ్చారు.అనుబంధ సంఘాల అధ్యక్షులు జిల్లాలో పార్టీ మరింత బలోపేతం చేసేలా కష్టపడి పనిచేయాలి.కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టుతూ, కలిసి కట్టుగా పనిచేసి జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేందుకు కృషి చేద్దాం అన్నారు..ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ , ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి , అనుబంధ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.





## నేడే మండలంలో సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో గిడ్డయ్య



**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 25 సూర్య న్యూస్** మండల సర్వసభ్య సమావేశము నేడు అనగా డిసెంబర్ 26 గురువారము 10:30 కు జరుగునని ఎంపీడీవో గిడ్డయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి ప్రతి డిపార్ట్మెంట్ అధికారులు ప్రజా ప్రతినిధులు తమ తమ అజెండా లతో తప్పకుండా హాజరు కావాలని. కోరారు. అంతేకాకుండా సమావేశానికి హాజరుకాని అధికారులపై తదుపరి చర్యలు తీసుకుంటామని చిన్నగొట్టిగలి ఎంపీటీవో గెడ్డయ్య తెలిపారు.

## లోక రక్షకుడిగా ప్రేమకు ప్రతి రూపం ఏసుక్రీస్తు

**గోపాలపురం డిసెంబర్ 25 సూర్య న్యూస్:** ప్రేమకు ప్రతిరూపము ఏసుక్రీస్తు లోక రక్షకుడిగా జన్మించినాడు అనిభాపూజీ ఇంగ్లీష్ మీడియం కాన్వెంట్ కరస్పాండెంట్



గూడూరి వెంకటేశ్వరరావు తెలిపారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని, గూడూరు ఇంగ్లీష్ మీడియం కాన్వెంట్లో క్రిస్మస్ వేడుకలు స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థు లందరూ శాంతా క్లాస్ హోలీ ఏంజెల్స్ క్రిస్మస్ తాత వస్త్రధారణతో గోపాలపురంలో ప్రధాన వీధులలో క్రీస్తు నేడు పుట్టెను హ్యాపీ క్రిస్మస్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కులమతాలకతీతంగా తమ పాఠశాల నందు భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉండాలని, క్రిస్మస్ సంక్రాంతి వేడుకలను ఆయా సాంప్రదాయాలకు అనుకూలంగా గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ విద్యార్థులచే కట్ చేసి స్వీట్స్ పంచుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులచే క్రిస్మస్ గీతాలాపనలు, కొరియోగ్రఫీ సాంగ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాగ శ్రీ, ఉపాధ్యాయులు కనకదుర్గ, సునీత, లలిత, సుజి, చంద్రలేఖ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హలహర్వి డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** సాటి మానవుల పట్ల ప్రేమ,కరుణ,దయ చూపాలని, చింతకుంట చర్చి దైవజైనలు తిమోతి ఠాగూర్ అన్నారు.బుధవారం



హలహర్వి మండలంలోని చింతకుంట మేదేహాల్, హలహర్వి, బాపురం, హర్ధగేరి, కోక్కరచేడు, గూళ్యం గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేకంగా చింతకుంట గ్రామం న్యూ లైఫ్ క్రీస్తు మందిరములో క్రిస్మస్ సందర్భంగా మహిళలకు ,పిల్లలకు ఆటో పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా దైవజైనలు మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశమిచ్చిన ఏకైక వ్యక్తి ఎవరు ఉన్నారంటే అది ప్రభువైన ఏసుక్రీస్తు అన్నారు.విశ్వమనవాళికి ప్రేమతత్వంతో వెలుగు పంచిన కరుణామయుడు అన్నారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్యం అతిధులుగా సర్పంచ్ సద్ధం హుస్సేన్,మాజీ పంచాయతీ సెక్రటరీ నారయణప్పను,మాజీ సర్పంచ్ రాముడు,టిడిపి సీనియర్ నాయకుడు,ఉమాకాంత్ స్వామిలను గ్రామస్తులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఆనంతరం సర్పంచ్ చేతుల మీదుగా గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జేమ్స్,పౌలయ్య,సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఐసీడిఎస్ సూపర్వైజర్ సుహాసిని



**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 25సూర్య న్యూస్ :** కోటబైలు పంచాయతీ, తురకపల్లి అంగన్వాడీ కేంద్రం కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో పి ఆర్ ప్రదీప కోరారు. పదవ తరగతి పాసైన వారు, 01/07/2024 తేదీ నాటికి 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు మధ్య లోపు వయస్సు గలవారై వుండాలని కోరారు. స్థానికులై ఉండి శాశ్వత చిరునామా గల ఆ ఊరికి సంబందించిన కోడలు గా ఉండాలి అని అన్నారు. ఓసీ కేటగిరీకి చెందిన వారు ఈ పోస్ట్ కు అర్హులని అన్నారు. అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు అప్లికేషన్ లు 23/12/2024 నుండి 06/01/2025 లోపు చంద్రగిరి ఐసిడిఎస్ కార్యాలయానికి అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీసీ సూపర్ వైజర్ సుహాసిని కోరారు.

## ఆకట్టుకున్న చిన్నారుల
# నృత్య ప్రదర్శనలు

**పులివెందుల డిసెంబర్ 25 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలోని స్థానిక శిల్పారామంలో బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఏంజెల్ ఫాషన్స్, యాష్ టాటూ స్టూడియో




మరియు మెన్స్ బ్రాండ్స్ వారి సౌజన్యంతో స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇనిస్టిట్యూట్ వారి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్, కరెస్పాండెంట్ గీత మరియు చిట్టి, చందన డ్యాన్స్ మాస్టర్ల అధ్వర్యంలో వారి చిన్నారులచే క్రిస్మస్ పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. చలి రాతిరి ఎదురు చూసే తూరుపేమో చుక్క చూపే గొల్లలేమో పరుగునొచ్చె దూతలేమో పొగడ వచ్చె పుట్టాడు పుట్టాడురో రారాజు మెస్సయ్యా పుట్టాడురో మన కోసం, ఇళ్లలోన పండుగంట కళ్ళలోన కాంతులంట ఎందుకో ఎందుకే కోయిలా చెప్పవే చెప్పవే కోయిలా, యేసు రక్తము రక్తము, యేసువై కొండదువెన్, గోదారి గట్టు మీద రామ సిలకవే తదితర క్రిస్మస్ పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆర్సీఎం చర్చి ఫాథర్ ఆరోగ్యస్వామి చేతులమీదుగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ గీత, నృత్య శిక్షకుడు చిట్టి, చందన శిల్పారామం పరిపాలనా అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కేసులు బనాయించడం వల్లే వెంకట రెడ్డి మృతి

### రోడ్డుపై శవంతో ధర్నా..తమపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి...అసలు నిందితులను అరెస్టు చేయాలి

**గోరంట్ల డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** తమకు తమ కుటుంబానికి అవసరం లేని అక్రమ కేసులు బనయించడం వల్లే వెంకటరెడ్డి మృతి చెందాడనిఆగ్రహించిన మృతుని కుటుంబ సభ్యులు బంధువులు బుధవారం ఉదయం గోరంట్ల– హిందూపురం రహదారిలోని చాంద్ ఫంక్షన్ హాల్ ఎదుట రోడ్డుపై శవాన్ని వుంచి ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మల్లాపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు,డీలర్ శ్రీధర్ ఇటీవల తన వీడియోలో ఇద్దరు వ్యక్తులపై వాంగ్మూలం ఇచ్చి తన చావు కారణం వెంకట రెడ్డి ,మొహమ్మద్ అని వీడియో విడుదల చేసి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడన్నారు, అయితే పోలీసులు కేసులో వారిని తప్పించి అన్యాయంగా అనవసరంగా తమ తండ్రి వెంకటరెడ్డి పై అక్రమ కేసు పెట్టారని దీనితో పోలీసులు వేధిస్తుండడంతో తలదాచుకు న్నాడన్నారు, పోలీసులు ఏక పక్షంగా వవహరిస్తున్నారని ఆరోపించారు,తమకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడే వుంటామని తెలిపారు,విషయం తెలుసుకున్న పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు మరియు ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు మడకశిర సీఐ రాగిరి రాఘవయ్య, పుట్టపర్తి అర్బన్ సీఐ సునీత, పెనుకొండ సీఐ రాఘవన్ గోరంట్ల సిఐ బోయ శేఖర్ లతో వాగ్వాదానికి దిగారు, పోలీసులు భూ వివాదం లో ఉన్న వారిని వదిలిపెట్టి సంబంధం లేని వారిని కేసులో ఇరికించారని,గుండె పోటు వల్లే మృతి చెందాడన్నారు, తమకు తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా మృతి





చెందిన డీలర్ శ్రీధర్ వాంగ్మూలంలో ఇచ్చిన మాదిరిగా వారిని అరెస్టు చేసి తమపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా దాదాపు గంటకు పైగా రోడ్డుపై శవంతో ధర్నా నిర్వహించారు ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు వాహనాలను రోడ్డు మళ్లించారు, అనంతరం తమకు రాతపూర్వకంగా వినతిపత్రం అందిస్తే కేసు నమోదు చేస్తామని 12 రోజులు అవుతున్న మీరు ఎందుకు కేసు ఇవ్వలేదని బాధితులకు పోలీసులు ప్రశ్నించారు,ఈ విషయంపై డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తి ఇచ్చిన వాంగ్మూలం మాదిరిగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని అయితే వెంకటరెడ్డి పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు మొదట భూమి వారిదేనని దాని మేరకే కేసు నమోదు చేశామని పోలీస్ స్టేషన్ కు వచ్చి వివరాలను ఇవ్వాల్సి ఉండగా పరారవ్వడం జరిగిందన్నారు, కర్ణాటక ప్రాంతంలోని నడింపల్లి లో మృతి చెందిన వెంకటరెడ్డి వాకింగ్ కు వెళుతూ కాలు జారి కింద పడటంతో మృతి చెందడం జరిగిందన్నారు, ఈ విషయంపై గౌరీ బిదునూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కూడా కేసు నమోదు కావడంతో పాటు పోస్టార్టం కూడా జరిగిందన్నారు,ఈ కేసు విషయంలో నిందితులను చట్టం మేరకు అరెస్టు చేస్తామని ఏ సమాచారం ఉన్న పోలీసులకు తెలియ జేయాల్సిన అవసరం ఉందన్నారు, అయితే మృతి చెందిన వెంకటరెడ్డి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, దీంతో శవాన్ని తొలగించి, ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు.ఎస్ ఐ సి.బాబు, పెనుకొండ ఎస్ రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

## మునిసిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ



**కొవ్వూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** మానవ సేవే మాధవ సేవగా భావించి సేవలందించిన వారి సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు ఇటీవల తుఫాన్ కారణంగా వరదలకు గురైన విజయవాడ వరద బాధితులకు సహాయం చేయడానికి, మరియు శానిటేషన్ పనుల నిమిత్తం విజయవాడ వెళ్లిన కొవ్వూరు మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం నుండి క్రిస్టమస్ బహుమతి గా పంపిన బట్టలను ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున బట్టలను మునిసిపల్ కార్మికులకు మంగళవారం నాడు ఎమ్మెల్యే పంపిణీ చేశారు .

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్ పై
# జయంతి వేడుకలు

**యాడికి డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం చవ్వ ఆశ్వర్థమ్మ వృద్ధా ఆశ్రమంలో భారతదేశ మాజీ ప్రధాని శ్రీ అటల్ బీహారి వాజ్ పేయి



100వ జయంతి సందర్భంగా ఆశ్రమలోని వృద్ధులకు పాలు బ్రెడ్లు పండ్లు పంచడం జరిగింది. కార్యక్రమంలో తాడిపత్రి అసెంబ్లీ బిజెపి కో కన్వీనర్ పొట్టే గంగాధర్, యాడికి మండలాధ్యక్షుడు చింత చౌడయ్య మాట్లాడుతూ అటల్ బీహారి వాజ్ పేయి ధర్మయోగి విలువలకు నిలువెత్తు సాక్ష్యం రాజకీయాలకు విశ్వమంతా ఆదర్శం ప్రతిపక్షమైన స్వపక్షమేనా మేధావిగా గుర్తింపు విషయ శోధనలో అసాధారణ రాణింపు అందరి హృదయాలను గెలిచిన జననాయకుడు సమర్థ పాలన అందించిన పదవి వ్యామోహం లేని ఆదర్శప్రాయుడు కృషి పట్టుదలతో కార్య దీక్ష దక్షుడు జనానికి అర్థం చెప్పిన యోగ్యుడు అటల్ బీహార్ వాజ్పేయి ప్రధాని పదవికి ప్రతిరూపం భరతమాత శిరస్సున కీర్తి కిరీటం పరిపూర్ణ వ్యక్తి శ వాజ్పేయి శత జయంతిని చవ్వ అశ్వర్థమ్మ ఆశ్రమ ప్రెసిడెంట్ పామిశెట్టి బాలయ్య కార్యదర్శి ముష్టూరు వెంకట రాముడు మరియు పెద్దలందరి సమక్షంలో ఆ మహనీయుని వేడుకలు జరుపుకోవడం ఆనందం గా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి పండు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు బలభద్ర, రాజశేఖర్, దాసరి జయరాముడు, ఎస్ సి మోర్చ అధ్యక్షుడు వేణుగోపాల్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరంపురం, జగదీష్ కుమార్, కార్యదర్శి రామకృష్ణ, మంగళ వెంకట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన
# పండుగ క్రిస్టమస్

– జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 25 సూర్య న్యూస్** క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం, క్రిస్టియన్ పేట నందు క్రిస్టియన్ సోదరులు ఏర్పాటు చేసిన పశువుల పాకలను



ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సందర్శించి కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రపంచంలో క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ అత్యంత పవిత్రమైన పండుగ క్రిస్టమస్ పండుగ అని,కరుణ,ప్రేమ,దాతృత్వం,త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు అని అన్నారు,మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారు అని తెలిపారుఅనంతరం తోట బజార్ నందు జనసేన పార్టీ నాయకులు సోమవరపు నాగమల్లేశ్వరరావు (అదితి బాబు) ఏర్పాటుచేసిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, మున్సిపల్ కౌన్సిలర్లు పాకలపాటి డేవిడ్ రాజు, కొలగాని రాము, జనసేన నాయకులు ముత్యాల జార్జి, అల్లూరి భాస్కర రావు, చారుగుండ్ల కొండా, గోగిశెట్టి మహేశ్వరరావు, చిట్టిపోతుల సత్యనారాయణ, మాదాల వీరయ్య చౌదరి, నల్లపునేని వెంకట నారాయణ, ఆవాల భవానీ ప్రసాద్, సామినేని లక్ష్మి నారాయణ, రాంబాబు, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ బ్యాట్మెంటన్ స్టేడియంను సందర్శించిన కొండ్రెడ్డి

**నెల్లూరు డిసెంబర్25 సూర్య న్యూస్** నెల్లూరు నగరంలోని మాగుంట లే–అవుట్ లో నూతనంగా నిర్మించిన ఇండోర్ బ్యాట్మెంటన్ స్టేడియంను బుధవారం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సందర్శించారు.



ఇండోర్ బ్యాట్మెంటన్ స్టేడియం నిర్వాహకులు దేవళ్ళ రాకేష్ విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి పుష్పగుచ్ఛం అందించి దుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియంను చాలా అద్భుతంగా అన్ని వసతులతో నిర్మించారని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి రాకేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఇండోర్ బ్యాట్మెంటన్ స్టేడియంలో ఆయన కలియ తిరిగారు. ఇండియా స్పోర్ట్స్ ఫ్లోరింగ్ చైర్మన్ మహేంద్ర ఆధ్వర్యంలో ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మాణం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలు కేవలం వినోదానికే కాదు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుందని చెప్పారు.. రోజు ఉదయం పూట కొంత ఆటల పైన మక్కువ చూపిస్తే మనసు మెదడు చురుగ్గా పనిచేస్తుందని తద్వారా ప్రతి అవయవాలకు వ్యాయాయంలో పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైవీ రెడ్డి పాల్గొన్నారు.

# వైయస్సార్ సీపీ పోరుబాట" కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరణ

### 27న జరిగే విద్యుత్ చార్జీల పెంపు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కావలి డిసెంబర్ 25 సూర్య న్యూస్** కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలో నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పండిటి కామరాజు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా, డిసెంబర్ 27న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న." వైయస్సార్ సీపీ పోరుబాట" కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చడం లో విఫలమయ్యాయి అన్నారు . విద్యుత్ చార్జీలను పెంచబోనని చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాడు అని,కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో రెండు విడతల్లో ప్రజలపై రూ.15 వేల కోట్ల మేర భారం మోపారున్నారు. చంద్రబాబు కేవలం మాటలు మాత్రమే చెబుతాడు అని ప్రజలను మోసం చేయడంలో అంది వేసిన చెయ్యని మండిపడ్డారు. ప్రజల పక్షాన పోరాడేందుకు రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 27వ తారీఖున ఆయా నియోజకవర్గాలలో పోరుబాట కార్యక్రమం నిర్వహించాలన్న సంకల్పంతో శుక్రవారం కావలి ఉదయగిరి




బ్రిడ్జ్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన చేపట్టిన అనంతరం విద్యుత్ డి ఈ కు వినతిపత్రం అందజేస్తారని చెప్పారు.కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులు పెడుతున్నారు.కేసులకు భయపడమని . ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతాం అని చెప్పారు.2014 నుంచి 19 వరకూ ఎన్నో పోరాటాలు చేశాం.కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వండి అని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టుతూ, కలిసి కట్టుగా పనిచేసి జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేందుకు కృషి చేద్దాం అన్నారు..ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఫ్లోర్ లీడర్ కనుమల్లపూడి నారాయణ రెడ్ క్రాస్ మెంబర్ గంధం ప్రసన్నాంజ నేయులు 11వ వార్డు ఇన్చార్జ్ ఆత్మకూరు రాజేష్, నాయబ్ రసూల్,ఈర్ల సురేష్, కృష్ణారెడ్డి నోటా ప్రసాద్ రెడ్డి,పేరం వెంకటేశ్వర్లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 26 డిసెంబర్, 2024

### ప్రపంచానికి శాంతిని అందించిన ప్రభువు యేసుక్రీస్తు జన్మించిన రోజు

# మానవాళికి ఆనందకరమైన రోజు

**వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్ వి. మోహన్ రెడ్డి**

**కర్నూలు డిసెంబర్ 25సూర్య న్యూస్** పవిత్రమైన క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి నగరంలోని CSI చర్చి, స్టాంటన్ చర్చి,







హెూసన్నా మందిరం, కోల్స్ సెంటీనియల్ చర్చ్ లలో జరిగిన సామూహిక ప్రార్థన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి ఏసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చాడని, ఆయన అందించిన శాంతి సందేశం మానవులలోని దుర్గుణాలు నశించి మంచి ప్రవర్తన ను అలవర్చు కున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం సెక్యూలర్ దేశంగా భారత దేశాన్ని రూపొందించింది అని అందరూ అన్ని మతాలను సమదృష్టి తో సోదర భావాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తాను నగరంలోని అన్ని మతాల పండుగలకు హాజరవుతానని అన్ని మతాలలో తనకు అభిమానులు ఉన్నారని ఇవి తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు సామూహిక ప్రార్థనలు విచ్చేసిన క్రైస్తవ సోదరులకు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మిగనూరులో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 25 సూర్య న్యూస్** ప్రేమ,క్షమ క్రీస్తు సందేశమని, అలాంటి క్రీస్తు బోధనలతో మనవుడు సన్మార్గంలో నడవాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ



జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక ఎంబీ చర్చీలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారిపై దయగుణం కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గార్ల తరపున క్రైస్తవుల సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను క్రైస్తవులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దర్శించిన

## జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీనివాస్

**గుంతకల్లు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం లో ఉ. 6:30 ని.లకు స్వామి వారి సేవలో ధనుర్మాసంలో సుప్రభాత సేవలో ఆర్యవైశ్యులైన





అనంతపురం జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొని ఆలయంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారిని ప్రాంగణంలో ఉన్న ఉప ఆలయాలను దర్శించడం జరిగినది. అనంతరం ఆలయ అర్చకులు నందకిషోర్ స్వామి చెన్నకేశవస్వామి స్వామివారి వస్త్రాలతో శాలువాతో సత్కరించి స్వామి తీర్థ ప్రసాదాలు స్థల చరిత్ర బుక్స్ ఇవ్వడం అనంతరం జడ్జి శ్రీనివాస మాట్లాడుతూ.... రాతి దేవస్థానం మహా అద్భుతంగా ఉంది రాసులు, నక్షత్ర ,బంగారు బల్లి ,వెండి బల్లి పరశురాం మూర్తి ఆంజనేయస్వామి , గరుడ స్వామి ,కామదేను ఆవు దూడ ,చిలకలమండపం అద్భుత శిల్పకళ మండపాలతో ఆధ్యాత్మిక చింతను మనశ్శాంతి ఈ దేవస్థానంలో కలుగుతుందని మూలవిరాట్ అయిన శ్రీ లక్ష్మీనారాయణ స్వాములు ఎంతో తేజస్వింతలై కనులకు మనసుకి దైవచింతన ప్రశాంతత కలుగుతుందని ఇంతటి ఆలయాన్ని నిర్మించిన తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు అభినందనీయులని అన్నారు.నందకిషోర్ స్వామి మాట్లాడుతూ ధనుర్మాసంలో విష్ణుభక్తులఅందరికీ విష్ణు సహస్రనామాలను పట్టించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం 26 12 24 గురువారం ఉ.8:00 గం.30 ని.లకు లకు శ్రీ లక్ష్మీనారాయణ సహిత మహా సుదర్శన హెూమం జరగను అందరూ బాగుండాలి అందరి కుటుంబాలలో సుఖశాంతులు కలగాలని ఆలయ ధర్మకర్త వారు ఎంతో ధనము వెచ్చించి ప్రతినిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. కావున భక్తులందరూ పూజలో పాల్గొని స్వామి అమ్మవారు ఆశీస్సులు పొందాలని అన్నారు. పరశు రాముడు మాట్లాడుతూ.... జిల్లా జడ్జి శ్రీనివాస్ వారికి ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ భక్తులు ప్రజలు అందరూ బాగుండాలి అది చూసి మేము ఆనందించాలిసర్వేజనా సుఖినోభవంతుఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీసభ్యులు అన్న ప్రసాద వితరణ సేవ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆ 3 కేసుల మద్యం ఏమైనట్లు...!

**మహానంది డిసెంబర్ 25సూర్య న్యూస్**

మండలంలోని ఒక గ్రామంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసుల పేరుతో దాదాపు మూడు కేసుల(144) బాటిళ్ళు మద్యం మూడు రోజుల క్రితం స్వాధీనం చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం.స్వాధీనం చేసుకున్నట్లుగా భావిస్తున్న ఆ మద్యం మూడు కేసులు ఏమైనట్లు.? అనేది చర్చనీయంశంగా మారినట్లు తెలుస్తుంది.వీటికి సంబంధించి ఇంతవరకు సంబంధిత ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పగించలేదని సమాచారం.స్వాధీనం చేసుకున్న మధ్యానికి సంబంధించి అది ఎక్కడి నుంచి వచ్చాయి, సప్లై చేసిన మద్యం దుకాణానికి సంబంధించి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు, వివరాలు ఎందుకు వెల్లడించడం లేదు అనేది పలు విమర్శలకు తావిస్తున్నట్లు తెలుస్తుంది.దీనిపై సంబంధిత ఎక్సైజ్ వర్గాలను వివరణ కోరగా ఇంతవరకు మాకు ఎలాంటి సమాచారం లేదని, ఎవరు దాడి చేశారో ఎంత మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు అనే వివరాలు మాకు అందజేయలేదు అన్నారు.ఇంతకు ఆ మద్యం బాటిళ్ల ఏమైనట్లు అనేది ప్రశ్నార్థకంగా మారినట్లు సమాచారం.

### ఈ నెల 27వ తేదీన జరగబోయే" వైయస్సార్ సిపి పోరుబాట పోస్టర్"ని

# ఆవిష్కరించిన మాజీ మంత్రి వర్యులువిడదల రజిని

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 25సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు విద్యుత్ చార్జీలను పెంచబోమని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల నడ్డివిరిచేలా విద్యుత్ చార్జీలను పెంచిందని మాజీ మంత్రి విడదల రజిని విమర్శించారు. వైసిపి అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన వైయస్సార్ సిపి పోరుబాట పోస్టర్‌లను బుధవారం రజిని ఆమె తన నివాసంలో పార్టీ శ్రేణుల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ ప్రజల చేతే కరెంట్ అమ్మిస్తా అంటూ ఎన్నికలకు ముందు బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి తీరా ఆరు నెలలు తిరక్క ముందే చార్జీల భారాన్ని మోపారని మండిపడ్డారు మాజీ సీఎం వైఎస్ జగన్ హయాంలో ఒక్కోయూనిట్‌ని రూ.4లకే కొనుగోలు చేసి ప్రజలకు రూ.1.20లకే విద్యుత్ సరఫరా చేస్తే..ఇప్పుడు చంద్రబాబు ఏకంగా యూనిట్‌కి రూ. 1.50పైగా పెంచి చార్జీల బాదుడు బాబుగా పేరు గడించాడని ఎద్దేవా చేశారు. ఈ నవంబర్,డిసెంబర్ మాసాల్లోకూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారం ఏకంగా రూ.15,485.36 కోట్లకు చేరిందని చెప్పారు. వైసీసి ప్రభుత్వ హయాంలో ఒక్కో పథకానికి ఖర్చు పెట్టేంత మొత్తాన్ని కూటమి ప్రభుత్వంలో ఒక్క విద్యుత్ చార్జీల పేరుతోనే




వసూలు చేస్తుందని ఆగ్రహించారు . డిస్కంల పేరుతో 2014 నుంచి 2019 వరకు రూ.29వేల కోట్లను రూ.84వేల కోట్లకు చేర్చిన అప్పులు పాలనా చరిత్ర ఒక్క చంద్రబాబుకే దక్కుతుందన్నారు.కూటమి సర్కార్ విద్యుత్ భాగోతం ప్రతీ ఒక్కరికి తెలియాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. పట్టణంలోని ఆర్టీసి బస్ స్టేషన్ వెనుక ప్రాంతంలో ఉన్న ఏడీఈ కార్యాయం వద్ద ఈ నెల 27న జరిగే నిరశన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పట్టణం సహా మూడు మండలాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బాధ్యులు, సానుభూతి పరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి నిరశన గళం వినిపించాలిని ఆమె విజ్ఞప్తి చేశారు.

### ఆరోగ్యశ్రీ పథకంలో...

## రోగ నిర్ధారణ పరీక్షలు చేర్చాలి

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్25 సూర్యన్యూస్ :** ఆరోగ్యశ్రీ పథకంలో రోగ నిర్ధారణ పరీక్షలు కూడా చేర్చాలని ఎన్టీఆర్ జిల్లా రెవిన్యూ అధికారి బాలకృష్ణకు,జై ఆంధ్ర రాష్ట్ర కమిటీ



సభ్యులు కనకపుడి వెంకటేశ్వరరావు, జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం అసోసియేషన్ రాష్ట్ర సలహాదారుల సభ్యులు శ్యాంబాబు వినతి పత్రం ఇచ్చారు.ఈ పథకంలో ఎక్సరే మరియు అల్ట్రా సౌండ్ ,సిటీ స్కాన్ ,డిజిటల్ రేడియోగ్రఫీ,ఎమ్మారై, రోగ నిర్ధారణ పరీక్షలు చేర్చాలని శ్యాంబాబు కోరారు .జిల్లా రెవిన్యూ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ ఈ వినతి పత్రాన్ని పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. కనకపుడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ విషయం త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళ్లి వినతిపత్రం ఇస్తానని తెలిపారు

### కర్నూలు ఎంపీ నాగరాజును కలిసిన

## వైకుంఠం దంపతులు

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 25 సూర్య న్యూస్:** ఆలూరు తాలూకా నియోజకవర్గ తెదేపా నాయకులు వైకుంఠం ప్రసాద్, జ్యోతి దంపతులు బుధవారం కర్నూలు ఎంపీ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపీ నిధులతో ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచేందుకు సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన కర్నూలు ఎంపీ నాగరాజు ఆలూరు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా తమవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరికెర సర్పంచ్ నాగరాజు, లాయర్ షేక్షావలి, తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

### పెనుమత్స రంగరాజు ఆధ్వరంలో

## ఉచిత అంబులెన్స్ సర్వీస్




**దేవరపల్లి డిసెంబర్ 24సూర్య న్యూస్** గోపాలపురం నియోజక వర్గం దేవరపల్లి మండలం గ్రామంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెనుమాత్స సుబ్బరాజు ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సర్వీస్ నిర్వహించబడినది బుధవారం నాడు నల్లజర్ల మండలం పోతవం గ్రామం లో బోల్ల అమరావతి దేవరుపల్లి సుస్మిత హాస్పటల్ కి తీసుకురవడం జరిగినది.

## అనిల్ కు అండగా టీడీపీ యువగళం

**అనిల్ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి**

**తాళ్ళపూడి డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** ఇండో నేపాల్ టెన్నిస్ బాల్ క్రికెట్ నందు అడే అవకాశం వచ్చిన యువ గళం సభ్యులు కొండే అనిల్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని



తెలుసుకుని అతని ఆశయాన్ని బతికించాలనే ఆలోచనతో యువగళం సభ్యులు అన్న దేవర పేట టీడీపీ కార్యాలయంలో 50000 రూపాయిలు చెక్కును అతనికి అందించటం జరిగింది.ఈ సందర్భముగా పదిపందికి సాయం చేసే ఆలోచన ఉన్న వ్యక్తి అనిల్ అని అలాంటి వ్యక్తి క్రీడల్లో ఉన్నతమైన స్థానానికి వెళ్తే మన ఊరు నుండి ఇంకో పది మంది క్రీడల్లో రాణిస్తారని అందుకే అతనికి అండగా నిలబడటం జరిగిందని యువ గళం సభ్యులు తెలియజేయటం జరిగిందని ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జివి ప్రసాద్, కూచిపూడి లక్ష్మణ్ రావు , కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్, కూచిపూడి, నరేంద్ర , లకాంసాని ఆదిత్య, తొండేపు భరత్, కూచిపూడి సురేంద్ర, గన్నమని అమ్మిరాజు, కూచిపూడి తేజ, కూచిపూడి జగన్, తొండేపు రమేష్, కూచిపూడి శివ, తొండేపు వినోద్, మరియు కూచిపూడి విజయ్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు




**సి.బెళగల్ డిసెంబర్ 25 సూర్య న్యూస్** మండలంలోని ఇనగండ్ల గ్రామంలో గల గిప్సన్ తెలుగు బాప్టిస్ట్ సంఘంలో క్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని క్రిస్మస్ వేడుకలను



సంఘ కాపరి రవికుమార్, సంఘ పెద్దలు, విశ్వాసులు కలిసి సంతోషంగా జరుపుకున్నారు. విశ్వాసులంతా సంఘంలో కూడుకొని ప్రార్థనల ద్వారా, పాటల ద్వారా, సంగీతం ద్వారా, వాక్య బోధనల ద్వారా క్రిస్మస్ పండుగను వైభవంగా జరుపుకున్నారు. సంఘ కాపరి రవికుమార్ విశ్వాసులను ఉద్దేశించి వాక్య పరిచర్య చేస్తూ ఏసుక్రీస్తు మన పాపాలను తీసివేసి మనలను పవిత్రులుగా చేయుట కొరకే, ఈ లోకానికి వచ్చి మానవునిగా జన్మించాడని, చీకటి జీవితాలలో ఉన్న మనలను వెలుగులోనికి నడిపించడానికి మనిష రూపంలో వచ్చాడని ఏసుక్రీస్తు జీవితం ప్రపంచానికే ఆచరణీయమని సంఘవిశ్వాసులకు బోధించారు.

# సమాజంలో ఒకరినొకరు ప్రేమ,త్యాగం కరుణతో మెలగాలి

### - పాస్టర్ దేవదానం

**హెూళగుంద డిసెంబర్ 25 సూర్య న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరు ఒకరినొకరు ప్రేమ త్యాగం కరుణతో మెలగాలని హెూళగుంద పెనుయేలు ప్రార్థన మందిరం పాస్టర్ దేవదానం అన్నారు. ఈ సందర్భంగా మండలంలో ఎం డి హళ్లి, ఇంగళదహాలు, గజ్జ హళ్లి, వందవాగిలి, హెూన్నూరు క్యాంపు తదితర గ్రామాలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆయా గ్రామాల ప్రార్థనా మందిరాలలో పలువురు క్రైస్తవులు పండుగను కోలాహలాల మధ్య ఏసు ప్రభువు దివ్య శాంతి సందేశంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుప్రభువు సకల జనుల పాప పరిహారం కోసం మానవుడిగా మానవుడిగా జన్మించి మానవుల పాపాలను క్షమించటం కోసం సకల






మానవాళికి శాంతి సందేశాన్ని అందించారని, అలాంటి ఏసుప్రభువు పుట్టినరోజు పండుగను నేడు ప్రపంచం మొత్తం సంతోషంగా జరుపుకోవాలని హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని క్రైస్తవ సోదరులు, మరియు ఆయా గ్రామాల క్రైస్తవ మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఎమ్మిగనూరు లో ఘనంగా
# క్రిస్మస్ వేడుకలు

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 25 సూర్య న్యూస్** క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని యం.బి యెరూషలేం,అసెంబ్లీ చర్చ్ ల నందు ప్రార్థనకు



హాజరైన ,నియోజకవర్గ సీనియర్ నాయకుడు"ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" , మాట్లాడుతూ ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. మన మాజీ ముఖ్యమంత్రి "వైఎస్ జగన్ మోహన్ రెడ్డి" తరుపున మరియు ,మాజీ శాసన సభ్యులు "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" తరుపున మరియు"క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు" తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుట్ట ఫౌండేషన్ చైర్మన్ బుట్ట నీలకంఠ ,వీర శైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర గౌడ్ ,కామర్తి నాగేశప్ప,సునీల్ కుమార్,రాజరత్నం,సుధాకర్,మాచని వెంకటేష్,మాధవ స్వామి,మహబూబ్ బేగ్,షేక్ చాంద్,దేవరాజు, ప్రభాకర్,బంటుపల్లి ప్రభాకర్,పల్లవి రాజశేఖర్, కే.నరసన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ టెన్నిస్ బాల్....
# క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికలు

**ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి**

**నెల్లూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** అంతర్జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్ క్రీడా టోర్నమెంట్ కు ఎంపికైన అభ్యర్థులను నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్



రెడ్డి ఆశీర్వాదం ను అభినందనలు తెలిపారు.నెల్లూరు రాంజీ నగర్ లో తన కార్యాలయం నందు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని నేపాల్లో జరగబోయే అంతర్జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్ క్రీడా టోర్నమెంట్ కు ఎంపికైన ఆశీర్వాదం కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆశీర్వాదంకు అభినందనలు తెలియజేశారు.దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా.. క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే దేశం రాష్ట్రం గర్వపడేలా తన ప్రవర్తన ఉండాలని ఆకాంక్షించారు. అలాగే క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలని, క్రీడలు కేవలం ఆహ్లాదానికే కాదని, ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుందని, శారీరక శ్రమతో కూడిన క్రీడలపై ప్రజలు ఆసక్తి చూపాలని కోరారు.. యువతికి ఎప్పుడూ తన ఆశీర్వాదం ఉంటుందని చెప్పారు.

## ఘనంగా చిన్న గొట్టిగల్లు క్రిస్మస్ వేడుకలు

**పాస్టర్ సహదేవయ్య**

**చిన్న గొట్టిగల్ డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** ఘనంగా చిన్నగొట్టిగల్లు క్రిస్మస్ వేడుకలు పాస్టర్ సహదేవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్న గొట్టిగల్లు మండలం స్థానిక



పంచాయతీ మసీదు వీధి నందు పాస్టర్ సహదేవయ్య స్వగృహము నందు బుధవారం క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ యేసు రక్షకుడు ఆయన జన్మదిన ఉదయం ఆ మహనీయుడు రక్షణే పుట్టాక ఒక చంచలనం అన్నారు. అంతేకాకుండా ప్రభువు రాకతో విశ్వాసుల ఎదురుచూపులు ఫలించాయి. అంతేకాకుండా క్రీస్తు ఉదయం ఇచ్చిన క్రిస్మస్ సందర్భంగా ప్రభువు అనుభవాలను సంతానానికి దేవుడు రక్షణ కావాలని సూచించారు. అంతేకాకుండా కన్యగర్భవతయే కుమారుని కని అతనికి ఇమానుయేలు లను పేరు పెట్టెను. యోహా మహా ప్రవర్త క్రీస్తు రాక ఆయన వచ్చిన మానవాళికి మహా మార్గంగా నిలుస్తాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి కొట్టే సుజాత పాస్టర్ సహదేవయ్య బాలాజీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పారిశుద్ధ్య సమస్య లేకుండా చూడటమే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**దర్శిపరు గ్రామానికి చెత్త సేకరణకు నూతన ట్రాక్టర్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**పెంటపాడు డిసెంబర్ 25 సూర్య న్యూస్** పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం పెంటపాడు మండలం దర్శిపరు గ్రామానికి చెత్త సేకరణ ట్రాక్టర్ నీ ప్రారంభించిన




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పల్లెల్లో పారిశుద్ధ్య సమస్య లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వంలో చెత్త సేకరణకు డబ్బులు తీసుకుని వారి జేబులోకి వేసుకున్న వైనం చూసాం కానీ ఈరోజు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఇల్లు ప్రతి ఊరు పరిశుభ్రంగా ఉండాలని ప్రతి పల్లెకు ట్రాక్టర్లు పంపిణీ చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే మా కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండలం దర్శిపరు గ్రామ ఉపాధ్యక్షులు మార్కండేయులు, పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్ల బాబి, తాడేపల్లి గూడెం అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, తాడేపల్లిగూడెం మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ పైపోయిన ఉభయగోదావరి, జిల్లాల కోఆర్డినేటర్ కసిరెడ్డి మధులత వెంకటరామయ్య పాలూరి వెంకటేశ్వరరావు , కోడే కాళీ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో అన్ని సదుపాయాలు కలిపించేలా చర్యలు తీసుకోవాలి

**ప్రత్తిపాటి పుల్లారావు**


**చిలకలూరిపేట డిసెంబర్ 25సూర్య న్యూస్** పట్టణంలోని కళామందిర్ సెంటర్లో బస్ షెల్టర్ ప్రారంభించిన మాజీ మంత్రి పుల్లారావు క్రిస్మస్ పండుగ నాడు ప్రయాణికుల సౌకర్యార్థం పట్టణంలోని కళామందిర్ సెంటర్లో బస్ షెల్టర్ ను మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక శుభదినాన ప్రజలకు, ముఖ్యంగా ఆర్టీసీ ప్రయాణికులకు ఉపయోగపడే బస్ షెల్టర్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మున్సిపాలిటీ స్థలంలో స్థానిక తెదేపా సీనియర్ నాయకులు గోపతోటి అన్నారావు వారి మనవరాలు ఆమె భర్త మహేశ్ లు



(వింజనంపాడు వాస్తవ్యులు) నిర్మాణం చేపట్టి, ప్రయాణికులు కూర్చోవడానికి అవసర మైన బెంచీలు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నా నన్నారు. ప్రయాణికులు బస్ షెల్టర్ ను సద్వినియోగం చేసుకోవాలని, పరిశుభ్రంగా ఉంచి వినియోగించుకోవాలని మాజీ మంత్రి సూచించారు. అదే విధంగా త్వరలోనే చిలకలూరిపేట పట్టణ ప్రజలకోసం ఫుడ్ స్ట్రీట్ అందుబాటులోకి తీసురానున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్, విజయవాడ మహానగరాల మాదిరే ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన స్థలాన్ని మున్సిపల్ మరియు పోలీస్ విభాగాలు ఎంపిక చేయాలని పుల్లారావు సదరు శాఖల అధికారులను ఆదేశించారు. ఫుడ్ స్ట్రీట్ లో స్టాల్స్ ఏర్పాటు చేసే నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా పట్టణ ప్రజలకు రుచికరమైన, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని మాజీ మంత్రి తెలిపారు.

# వీరభద్ర గౌడ్ అంటేనే అభివృద్ధి

**ఆలూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** ఆలూరు నియోజకవర్గం ఒక్క విరభద్ర గౌడ్ తోనే సాధ్యమని కురకుంద గ్రామ ప్రజలు ఆయనకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు



బుధువారం రోజు గ్రామంలో దళిత, బి సి కాలనీల్లో ఎన్నో ఏళ్ల నుంచి సిమెంట్ రోడ్డు లేక గత ప్రభుత్వ రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు విన్నవిచ్చిన పట్టిచుకోలేదని కానీ ఆలూరు తాలూకా తెలుగు దేశం పార్టీ ఇంచార్జి విరభద్ర గౌడ్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మా కలానిల్లో సిమెంట్ రోడ్డు వెహించారాని విరభద్ర గౌడ్ కు రుణపడి ఉంటామని దళిత కాలనీ బీసీ కాలనీ ప్రజలు అయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు గోవర్ధన్, లక్ష్మన్న, తిమ్మప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మారెమ్మ అవ్వ దేవర ఉత్సవం




**ఆలూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్:** పట్టణంలో గల ఎస్సీ కాలనీలో వెలసిన గ్రామ దేవత శ్రీ మారెమ్మ అవ్వ దేవి దేవర ఉత్సవాలు బుధవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. మూడేళ్లకు ఒక్క సారి జరిగే ఈ దేవర ఉత్సవాలు మంగళవారం రాత్రి నుంచే ఆరంభం అయ్యాయి.ఈ ఉత్సవాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఉత్సవాలు కోసం వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఉత్సవాల్లో మాజీ సర్పంచ్ రుక్మిణి,టీడిపి నాయకులు రఘు ప్రసాద్ రెడ్డి,అట్టేకల్ జగన్మోహన్ బాబు, హెబ్బట్టం విష్ణు వర్ధన్ రెడ్డి,నరసప్ప త్యాగయ్య,గోవింద్,హనుమప్ప ,మసాలా జగన్,ఉలిగప్ప, మాజీ ఎంపీటీసీ కిషోర్ ,ఈ రప్ప, భక్తులు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన జీసస్ క్రైస్ట



**ఆలూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులు చర్చ్ లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలూరు సి ఎస్ ఐ చర్చ్ లో డివిజనల్ చైర్మెన్ డేనియల్ ఆర్ సి ఎం చర్చ్ లో ఫాదర్ జ్ఞాన ప్రకాశ్ ,మొలగవ ల్లి కొట్టా ల గ్రామం లోని సి ఎస్ ఐ చర్చ్ లో రెవరెండ్ పి కుమార్ సౌజన్య ,క్రిస్మస్ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి దేవదానం,సుకుమార్ జాన్ ,రాజన్న, పౌలయ్య, విజయ్, రాజశేఖర్,విజయ నిర్మల, జయమ్మ ,ఎం.కొట్టా ల సంఘం పెద్దలు దేవపుత్ర, ఆశీర్వాదం దాసప్ప ఆనందు మల్లేష్ రాజు ధర్మన్న పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు జీవితం ప్రజలకు సన్మార్గం

**-కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**



**కోడుమూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** కర్నూల్ జిల్లా కోడుమూరు నియోజకవర్గం, కర్నూలు మండలం, పసుపుల గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా, పసుపల గ్రామంలో గల ఏబీఎం చర్చి,మరియు సెవెంత్ డే చర్చి పాస్టర్స్ మరియు సంఘ పెద్దల ఆహ్వానం మేరకు, కోడుమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చర్చికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సంఘ విశ్వాసుల మధ్య ప్రార్థనలో పాల్గొని, క్రిస్మస్ కేకును కట్ చేశారు.ఈ క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, ప్రపంచ శాంతి కోసం పరితపించిన ఏసుక్రీస్తు జీవితం ప్రజలకుసన్మార్గమని తెలిపారు. మానవులందరూ ఇతరులపై ప్రేమ, కరుణ,జాలి,దయ చూపాలని , అప్పుడే మానవులందరూ ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో నడిచిన వారమవుతామని సంఘ విశ్వాసులకు తెలియజేశారు.

# యోగ థెరపీ కేంద్రమునకు భూమి పూజ

**హిందూపురం డిసెంబర్ 25సూర్య న్యూస్** స్థానిక పట్టణం నందు యోగా తెరఫికేంద్రంకుభూమిపూజగావించారు. పురం నివాసి అమెరికాలో స్థిరపడి సామా. కంపెనీ నియమించాడు.కంపెనీ వ్యవస్థాపకుడు సీఈవో సురేష్ కట్టా సహాయ సహకారాలతో శ్రీ మారుతి యోగాలయ నిర్మించుటకు సురేష్ కట్ట కుటుంబ సభ్యులచే భూమి పూజ బుధవారం నిర్వహించడం జరిగింది . యోగ గురూజీ బద్రి నారాయణ



మాట్లాడుతూ ఇచ్చట చిన్నపిల్లవాడి నుండి వృద్ధుల వరకు యోగా చికిత్స చేయుదమని ప్రతినిత్యము వైదిక పద్ధతితో హెూమ నిర్వహించుటకు మరియు నడకకు ట్రాక్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సురేష్ కట్ట, రాధా సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జే పి కే రామ్మోహన్, మున్సిపల్ కౌన్సిలర్లు డి ఈ రమేష్, రాఘవేంద్ర,రిటైర్డ్ సీరికల్చర్ అధికారి దేవాంగం శంకరప్ప,శ్రీ మారుతీ యోగా మందిరం కమిటీ వారు యోగ సాధకులు పట్టణ ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును...
# వాయిదా వేయాలి

**ప్రతిపక్ష నేతలు**

**విడవలూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు అధికంగా కురుస్తున్నాయి. ప్రజలు ఇళ్లలో నుండి బయటికి రాలేని పరిస్థితి అధికారులు ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నేడు విడవలూరు లో జరగనున్న రెవెన్యూ సదస్సును వాయిదా వేయాలని ప్రజలు ప్రతిపక్ష నాయకులు కోరుతున్నారు.

# సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**

**ఏలూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్** ఈనెల 26 నుంచి జరగనున్న సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో శత వార్షికోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో సామ్యవాద వ్యవస్థ స్థాపన కోసం 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ ఈనెల 26వ తేదీ నాటికి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వాడవాడలా సభలు,సమావేశాలు నిర్వహించి దేశంలో,రాష్ట్రంలో,జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ చేసిన పోరాటాలను ప్రజలకు వివరించడం ద్వారా పార్టీ వైపు దృష్టి సారించే విధంగా ప్రయత్నం చేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. దేశాన్ని మతోన్మాదులు పాలిస్తున్నారని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. లోక్ సభ సాక్షిగా రాజ్యాంగాన్ని గౌరవిస్తామంటూనే హెూం మంత్రి అమిత్ షా,రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దీనికి నిరసనగా సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 30వ తేదీన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలందరూ




దీనిని గుర్తించి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.లక్షలాది ఎకరాలు పేదలకు పంపిణీ చేసిన పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు.దేశ స్వాతంత్రం కోసం అనేక త్యాగాలు,రక్త తర్పణ చేసిన సిపిఐ అన్నారు. ఈనెల 26 నుండి వచ్చే సంవత్సరం డిసెంబరు 26వ తేదీ వరకు కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాలు, ప్రజా సమస్యల పరిష్కారం విస్తృతంగా ప్రజలకు వివరించి 2025 డిసెంబర్ 26వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో లక్షలాది మందితో బహిరంగ సభ ద్వారా ఈ శత వార్షికోత్సవాలను ముగించాలని సిపిఐ నిర్ణయించినట్లు తెలిపారు.సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,పేదలకు అండగా నిలిచిన పార్టీ సిపిఐ అన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు.కార్మిక వర్గానికి అండగా నిలిచి,రైతాంగ పోరాటంలో అగ్ర భాగాన ఉంటూ, భూ పోరాటాల ద్వారా లక్షలాది మంది పేదలకు భూములు అప్పగించిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు.సిపిఐ శత వార్షికోత్స వాలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని డివిజన్లు, నియోజకవర్గాలు, మండల స్థాయిలో గ్రామ గ్రామాన,సిపిఐ పతాకాలు ఆవిష్కరించి,సభలు,సమావేశాల ద్వారా సిపిఐ చరిత్ర,ప్రజా పోరాటాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఆయా ప్రాంతాలలో జరిగే కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, సానుభూతి పరులు, ప్రజా సంఘాల నాయకులు, కర్షకులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు,ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య,సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, నాగం అచ్యుత్, సాయన బాలు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 26 డిసెంబర్, 2024

### తిరుమలలో జనవరి 9న ఉదయం 5 గంటలకు

## వైకుంఠ ద్వార దర్శనం ఉచిత టోకెన్ల జారీ

**టిటిడి ఈవో శ్యామలరావు**

**తిరుపతి, :**


- జనవరి 10, 11, 12 తేదీలకు 1.20 లక్షల సర్వదర్శనం టోకెన్లు
- ఈ టోకెన్లు జనవరి 9 వ తేదీన ఉదయం 5 గంటలకు జారీ.
- మూడు రోజుల తర్వాత ఏరోజుకారోజు ముందు రోజు జారీ
- టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదు

తిరుపతిలోని 8 ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కౌంటర్లను తనిఖీ చేసిన టిటిడి ఈవో, అదనపు ఈవో తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టిటిడి ఈవో శ్యామలరావు వెల్లడించారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు భక్తులకు జారీ చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు. తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, ఇందిరా మైదానం , శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎం.ఆర్. పల్లి స్కూల్ లతో పాటు (తిరుమలలో బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో తిరుమల స్థానికుల కొరకు )కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్ లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టిటిడి అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి, టిటిడి జేఈవో శ్రీమతి గౌతమి, జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీ శ్రీధర్ లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ శ్రీ సత్యనారాయణ, ఎస్.ఈ శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ మనోహర్, ట్రాన్స్ ఫోర్ట్ జీఎం శ్రీ శేషారెడ్డి, తదితర టిటిడి అధికారులు, పోలీసు, రెవిన్యూ అధికారులు ఉన్నారు.

### దేశ వ్యాప్తంగా రేషన్ కార్డు ఉన్న వారికీ

## 5 కొత్త రూల్స్

**డిల్లి :** మన ప్రభుత్వం రేషన్ కార్డ్ (Ration Card) కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది మరియు రేషన్ కార్డుదారులందరూ వాటిని పాటించడం తప్పనిసరి. ఈ నియమాలు జనవరి 1, 2025 నుండి అమలు చేయబడతాయి. మీరు రేషన్ కార్డ్ హెూల్డర్ అయితే,




మీరు కొత్త నిబంధనల గురించి తెలుసుకోవడం ముఖ్యం. అదనంగా, ప్రభుత్వం రేషన్ పంపిణీ వ్యవస్థ కోసం కొత్త నిబంధనలను ఏర్పాటు చేసింది. రేషన్ కార్డుదారులు ఇ-కెవైసిని పూర్తి చేయడం ఇప్పుడు తప్పనిసరి. సకాలంలో eKYC పూర్తి చేయని వారి పేర్లు రేషన్ కార్డు జాబితా నుండి తొలగించబడతాయి.

**రేషన్ కార్డ్ కొత్త రూల్స్ 2025 :** మీరు ప్రభుత్వ దుకాణాల నుండి సబ్సిడీ సరుకులను స్వీకరిస్తే, రేషన్ కార్డు కొత్త నిబంధనల గురించి తెలుసుకోవడం ముఖ్యం. జనవరి 1, 2025 నుండి, ప్రభుత్వం Ration card scheme కింద కొత్త రూల్స్ లను అమలు చేస్తుంది. రేషన్ పంపిణీ వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా చేయడమే ఈ నిబంధనల ప్రధాన లక్ష్యం. కొత్త నిబంధనల ప్రకారం, ఏ పౌరుడు రేషన్ కార్డు పథకాన్ని దుర్వినియోగం చేయలేరు. అవసరమైన వారికి మాత్రమే ప్రభుత్వ సహకారం అందుతుంది. దీన్ని నిర్ధారించడానికి, ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ %వ-ఖీజ% ని తప్పనిసరి చేసింది. రేషన్ కార్డ్ కొత్త రూల్స్ & e-KYC కొత్త నిబంధనల ప్రకారం, మీరు ఇకపై మునుపటి మాదిరిగానే రేషన్ అందుకోలేరు. ఇప్పుడు, మీరు మరింత సమతుల్య మరియు పోషకమైన ఆహారాన్ని అందుకుంటారు. ఉదాహరణకు, మీరు ఇంతకు ముందు 3 కిలోల బియ్యం మరియు 2 కిలోల గోధుమలు పొందేవారు, కానీ ఇప్పుడు పరిమాణం సవరించబడింది. కొత్త నిబంధనల ప్రకారం, మీరు ఇప్పుడు 2.5 కిలోల బియ్యం మరియు 2.5 కిలోల గోధుమలను అందుకుంటారు. అదనంగా, ఇప్పుడు రేషన్ కార్డుదారులందరికీ ఇ-కెవైసి తప్పనిసరి చేయబడింది. మీరు మీ %వ-ఖీజ%ని గడువులోగా పూర్తి చేయాలి, అంటే డిసెంబర్ 31, 2024. ఈ వ్యవధిలో మీరు మీ %వ-ఖీజ%ని పూర్తి చేయకుంటే, మీరు రేషన్ కార్డ్ పథకం ప్రయోజనాలను కోల్పోవచ్చు. దీని వల్ల ప్రయోజనాలు నిజంగా అర్హులైన వారికి మాత్రమే అందుతాయి. రేషన్ కార్డ్ కొత్త రూల్స్ 2025 ప్రకారం %వ-ఖీజ% తప్పనిసరి చెప్పినట్లుగా, కొత్త రేషన్ కార్డ్ (New Ration Card) నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఇ-కెవైసిని తప్పనిసరి చేసింది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన కారణాలు: %వ-ఖీజ% ప్రక్రియ ద్వారా నకిలీ రేషన్ కార్డులు రద్దు చేయబడతాయి. లబ్ధిదారుల పౌరులకు సంబంధించిన ఖచ్చితమైన డేటా ప్రభుత్వం వద్ద ఉంటుంది. నిజంగా అవసరమైన వ్యక్తులు మాత్రమే పథకం ద్వారా ప్రయోజనాలను పొందుతారు. ఈ ప్రక్రియ దేశంలో మరింత డిజిటలైజేషన్‌ను ప్రోత్సహిస్తుంది. రేషన్ కార్డు కొత్త నిబంధనలను పాటించకపోవడం వల్ల కలిగే పరిణామాలు మీరు రేషన్ కార్డుల ( %=ఛ్అశీఅ ఝుతీస% ) కోసం కొత్త తప్పనిసరి నిబంధనలను పాటించకపోతే, ప్రభుత్వం మీ పేరును జాబితా నుండి తొలగించవచ్చు. అటువంటి సందర్భంలో, మీరు ఇకపై సబ్సిడీ రేషన్ అందుకోలేరు. అంతేకాకుండా, చెల్లుబాటు అయ్యే రేషన్ కార్డు లేకుండా, మీరు ఇతర ప్రభుత్వ పథకాల నుండి ప్రయోజనం పొందలేరు. అటువంటి సమస్యలను నివారించడానికి, మీ e-KYCని సకాలంలో పూర్తి చేయడం ముఖ్యం, కాబట్టి మీరు రేషన్ కార్డ్ స్కీమ్ (Ration card scheme) ప్రయోజనాలను పొందడం కొనసాగించవచ్చు. 2024లో రేషన్ కార్డ్ కోసం ఇ-కెవైసిని ఎలా పూర్తి చేయాలి మీ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక రేషన్ కార్డ్ లేదా ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) పోర్టల్‌ని సందర్శించండి మీ నమోదిత ఆధారాలను ఉపయోగించి లాగిన్ చేయండి లేదా మీ మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్ ID వంటి ప్రాథమిక వివరాలను అందించడం ద్వారా ఖాతాను సృష్టించండి. సాధారణంగా హెూమ్‌పేజీలో "Ration Card Services" లేదా "నవీకరణ వివరాలు" విభాగంలో కనిపించే e-KYC విభాగానికి నావిగేట్ చేయండి. కుటుంబ పెద్ద లేదా రేషన్ కార్డ్ హెూల్డర్‌కి లింక్ చేసిన ఆధార్ నంబర్‌ను ఇన్‌పుట్ చేయండి. ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్ యాక్టివ్‌గా ఉందని నిర్ధారించుకోండి. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వన్-టైమ్ పాస్‌వర్డ్ (OTP) పంపబడుతుంది. మీ ఆధార్‌ని ధృవీకరించడానికి పోర్టల్‌లో OTPని నమోదు చేయండి. విజయవంతమైన ధృవీకరణ తర్వాత, మీ e-KYC నవీకరించబడు తుంది. భవిష్యత్తు సూచన కోసం రసీదుని సేవ్ చేయండి లేదా స్క్రీన్‌షాట్ తీసుకోండి.

# కమ్యూనిస్టు యోధుడు ఏపూరికి జోహార్లు గుమ్మడి నరసయ్య

**ఎన్ని నిర్బంధాలు వచ్చిన సిపిఐని వీడని బ్రహ్మం...సిపిఐ పార్టీకి బ్రహ్మం మరణం తీరని లోటు**

**ఇల్లందు :** ఏపూరి బ్రహ్మం మరణం భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)కి తీరని లోటనీ,ఎన్ని నిర్బంధాలు ఎదురైనా సిపిఐని వీడలేదనీ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు.బుధవారం రోజున ఏపూరి బ్రహ్మం పార్ధివదేహాన్ని సందర్శించి పూలమాలలతో జోహార్లు అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ ఊటుకూరులో జన్మించిన ఏపూరి బ్రహ్మం సింగరేణి ఉద్యోగం రీత్యా 1983లో ఉద్యోగం పేరుతో ఇల్లందులో స్థిరపడ్డారనీ,భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంస్థ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి యూనియన్ బలోపేతంతో పాటు సిపిఐ పార్టీ ఇల్లందు నియోజకవర్గ విస్తరణ కోసం ఎనలేని కృషిచేసిన యోధుడని కొనియాడారు.2012లో సింగరేణిలో ఉద్యోగం దిగిపోయారన్నారు.పార్టీలో అచంచలుగా



జిల్లాస్థాయి నాయకుడిగా ఎదిగారన్నారు.బోడేపూడి రమేష్ బాబు తెలుగుదేశం పార్టీలో చేరినప్పుడు విబేధించి భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గ లీడరుగా గుర్తింపు పొందారనీ,పార్టీ బలోపేతం కోసం 2005 అప్పటి టిడిపి పార్టీ రౌడీషీటర్ ఓపెన్ చేసినప్పటికీ బ్రహ్మం సిపిఐ పార్టీలో వెనకడుగు వేయలేదన్నారు.బ్రహ్మం అగ్రకులంలో జన్మించినా ఎన్ని ఆటంకాలు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని అన్నారు.ఏపూరి బ్రహ్మం నమ్మిన సిద్ధాంతం కోసం తన తుదిశ్వాస వీడేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీని వీడలేదని నిబద్దత కలిగిన బ్రహ్మం అనారోగ్యంతో ఉన్నప్పటికీ సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇల్లందు నియోజకవర్గనికి ఇవ్వాలనీ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావులతో పాటు ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందించే దానిలో కృషి చేశాడనీ కొనియాడారు.తాను చనిపోవడం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐతో పాటు ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని బాధాకరమనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సక్రూ,తేజ,పాయం వెంకన్నతో పాటు సిపిఐ నాయకులు డాక్టర్ సుధాకర్ లాయర్ సత్యనారాయణ ఏపీటీఎఫ్ పూర్ణచంద్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఛాంపియన్ ట్రోఫీ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ :** క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఛాంపియన్స్ క్రికెట్ ట్రోఫీ షెడ్యూల్ ను ఐసీసీ ఈరోజు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 22న దుబాయ్‌లో భారత్-పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగనుంది. గ్రూప్ దశలో భారత్ మొత్తం మూడు మ్యాచ్ లు ఆడనుంది.మార్చి 9న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. కాగా.. మ్యాచ్‌ల నిర్వహణ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించానున్నారు. మరోవైపు.. టీమిండియా మ్యాచ్‌లు విదేశాల్లోనే జరగనున్నాయి. భారత్ ఆడే మ్యాచ్ లన్నీ దుబాయ్ లో జరుగుతాయి. ఈ సారి ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.. గ్రూప్-ఏలో భారత్, పాక్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్.. గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు ఉన్నాయి. కాగా.. మార్చి 4న సెమీఫైనల్-(1) 5వ తేదీన సెమీ ఫైనల్ -(2), మార్చి 9న ఫైనల్ మ్యాచులు జరుగుతాయి. సెమీ-ఫైనల్ మరియు ఫైనల్ రెండింటికీ రిజర్వ్ రోజులు ఉంటాయి.




## రేవతి కుటుంబానికి 2 కోట్ల సాయం

**హైదరాబాద్ :** పుష్ప సినిమా తొక్కిసలాటలు మరణించిన రేవతి కుటుంబానికి మూవీ టీం రెండు కోట్ల సాయం ప్రకటించింది. అల్లు అర్జున్ కోటి రూపాయలు, సుకుమార్ 50 లక్షలు, మైత్రి మూవీ మేకర్స్ 50 లక్షలు ఇస్తున్నట్టు ప్రకటించారు. సినీ నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుణ్ణి పరామర్శించారు.



## అభిమాని కోసం అన్ని ఏర్పాట్లు చేసిన "ఎన్టీఆర్"

**చెన్నై :** క్యాన్సర్ తో బాధపడుతూ చెన్నై అపోలో హాస్పటల్లో చికిత్స పొందుతున్న ఎన్టీఆర్ అభిమాని కౌశిక్ ను ఈ రోజు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయనున్నారు.. విషయం తెలుసుకోకుండా నిన్నటి నుంచి సోషల్ మీడియా, కొన్ని చానల్స్ లో ఎన్టీఆర్ నీ నిందిస్తూ పోస్టులు.. (ఇలాంటి సెన్సిటివ్ విషయాల్లో తెలుసుకుని పెడితే బాగుండేది) తన టీమ్ తో అభిమాని యోగక్షేమాలు తెలుసుకొని దగ్గరుండి డిశ్చార్జ్ చేయించిన ఎన్టీఆర్.



### జాన్ వెస్లీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ :** జాన్ వెస్లీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, లవ్లీ కిడ్స్ స్కూల్ అధినేత డాక్టర్.మట్టిపల్లి.తారా స్రవంతి అధ్యక్షతనలో, క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, జాన్ వెస్లీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, లవ్లీ కిడ్స్ స్కూల్ లో, క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,బిషప్ జాన్ వెస్లీ పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా జాన్ వెస్లీ సందేశం ఇస్తూ.., సర్వలోక మానవాళి పాప పరిహార్థమై, ఏసుక్రీస్తు దివి నుండి భువికి దిగివచ్చారని, తన రాకతో కాలము క్రీస్తు పూర్వము-క్రీస్తు శకము అని, రెండు భాగాలుగా విభజించబడిందని,సర్వ మానవాళి పాప పరిహార్థమై,ఏసుక్రీస్తు సిలువలో మరణించారని, క్రైస్తవత్వం అనేది మతం కాదని,మార్గమని, బోధించారు.ఈ కార్యక్రమంలో లవ్లీ కిడ్స్ మరియు ఆపిల్ ఫౌండేషన్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని, అందమైన అలంకరణతో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఆధ్యాత్మికమైన పాటలు, వృత్యములు, స్కిట్లు, వేశారు. ఈ కార్యక్రమంలో, బిషప్ జాన్ వెస్లీ,డాక్టర్.మట్టిపల్లి. తారా స్రవంతి తో పాటు పాటు, లవ్లీ కిడ్స్ స్కూలు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆపిల్ ఫౌండేషన్ పిల్లలు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లవ్లీ కిడ్స్ స్కూల్ తల్లిదండ్రులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, ప్రతి ఒక్కరికి, పేరుపేరునా, డాక్టర్.మట్టిపల్లి.తారా స్రవంతి ధన్యవాదములు తెలియజేశారు.

## కాకినాడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**కాకినాడ :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కాకినాడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద క్రిస్మస్ కేక్ ని కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పాత్రికేయ వృత్తిలో ఉన్న అందరూ సర్వమత సమాన త్వం పాటించడం ఆనందదాయకమని పలువురు హర్షం వ్యక్తం చేశారు.



### కొడుకు హిజ్రాను ప్రేమించాడని

## తల్లిదండ్రులు ఆత్మహత్య.!

**నంద్యాల :** నంద్యాల పట్టణానికి చెందిన సుబ్బరా యుడు, సరస్వతి దంపతుల కొడుకు సునీల్ బీటెక్ ఫస్టియర్ ఫెయిలై ఆటో డ్రైవర్లతో తిరుగుతున్నాడు. ఈక్రమం లోనే ఓ హిజ్రాతో కొడుకు ప్రేమ వ్యవహారం నడుపుతున్నాడని తెలిసి తల్లిదండ్రులు అతడిని మంద లించారు. అయితే హిజ్రా గ్యాంగ్ వారి షాపుకు వచ్చి బూతులు తిడుతూ హంగామా చేశారు.. దీంతో అవమానం తట్టుకోలేక పురుగుల మందు తాగి చనిపోయారు.



### ప్రపంచ పండుగ "క్రిస్టమస్"ను

## ఘనంగా జరుపుకున్న క్రైస్తవులు

**బొబ్బిలి :** లోక రక్షకుడైనటువంటి ఏసుక్రీస్తు జన్మదినాన్ని స్మరించుకుంటూ,క్రిస్టమస్ పండుగను క్రైస్తవ సోదరులందరు ఘనంగా జరుపుకున్నారు..ఆ యేసయ్య దయ అందరి



మీద ఉంటూ,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ,అందరికీ హ్యాపీ క్రిస్టమస్ తెలియజేశారు.ఉపరితల ఆవర్తనం కారణంగా, తుఫానుల పరంపర కొనసాగుతున్న,క్రైస్తవులు మాత్రం ప్రార్ధనలు ఆపలేదు.ఉదయాన్నే అందరూ చక్కగా సిద్ధపడి వారి వారి దేవాలయాలకు వెళ్లారు.చక్కటి దేవుని గీతాలను ఆలపించారు.ఆయా దేవాలయాల్లో చర్చి పాస్టర్లు, ఫాదర్లు దైవ వర్తమానాన్ని అందించారు.క్రీస్తు యొక్క జన్మదిన మర్మాలను అందరికీ తెలియజేశారు.ప్రతి ఒక్కరూ క్రీస్తు యొక్క బోధనలను పాటిస్తూ,శాంతి మార్గంలో నడవాలని సూచించారు.ప్రేమ,ఐక్యత, సమాధానం,దయాళత్వం, కరుణ, దానగుణం, త్యాగం లాంటి లక్షణాలను ప్రతి ఒక్కరు అలవర్చుకొని,క్రీస్తు భోధలను పాటించాలని భక్తులకు సూచించారు.శాంతా క్లాజా వేషధారణలో చాలామంది చర్చిలకు హాజరయ్యారు.తుఫాన్ కారణంగా పండగ ఉత్సాహం చాలా వరకు తగ్గింది అని చెప్పవచ్చు.కొత్త సంవత్సరం వేడుకలు అయినా ఘనంగా జరుపుకోవాలని క్రైస్తవులు ఎదురుచూస్తున్నారు.

# లోయలో పడిన ఆర్మీ వాహనం.. ఐదుగురు జవాన్లు మృతి

**మరికొందరి పరిస్థితి విషమం..**

**జమ్మూ కాశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. మెంధార్ ప్రాంతం మీదుగా వెళ్తున్న ఆర్మీ వాహనం ఒక్కసారిగా లోతైన లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, 8 మందికి పైగా సైనికులు గాయపడినట్లు సమాచారం. జమ్ముకశ్మీర్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.. జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం లోయలో పడి ఐదుగురు మరణించారు.. మరో 8 మంది సైనికులకు తీవ్రగాయలయ్యాయి.. పూంచ్ జిల్లాలోని బాల్‌నోయ్ ప్రాంతంలోని 300 అడుగుల లోతైన లోయలో ఆర్మీ వాహనం పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారని.. మరో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయని ఉన్నతాధికారులు ప్రకటించారు.. వీరిలో ఇంకా చాలా మంది జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు బలగాలను మోహరించి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఆర్మీ రిలీఫ్ అండ్ రెస్క్యూ టీమ్



(సైన్యం) తోపాటు జమ్ముకశ్మీర్ పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని.. క్షతగాత్రులను సమీపంలోని ఆర్మీ ఆస్పత్రికి తర లించి చికిత్స అందిస్తున్నారు. జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి లోతైన లోయలని పడిపోయిందని అధికారులు చెప్పారు. ఈ ప్రాంతం LOC సమీపంలో ఉందని పేర్కొన్నారు. సైనిక వాహనం సైనికులను పోస్ట్ వైపు తీసుకెళ్తోంది.. ఈ సమయంలో అదుపు తప్పి లోతైన లోయలో పడిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే ఆర్మీ రిలీఫ్ అండ్ రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని సైనికులను రక్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించిందని తెలిపారు.. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గత నెలలో కూడా ఇలాంటి ప్రమాదం.. గత నెలలో కూడా జమ్మూ కాశ్మీర్‌లో ఇలాంటి ప్రమాదం జరిగింది.. ఈ ఘటనలో ఒక ఆర్మీ జవాన్ ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాయపడ్డారు.ఈ ప్రమాదం నవంబర్ 4న కలకోట్‌లోని బడోగ్ గ్రామ సమీపంలో జరిగింది. ఇందులో హీరో బద్రీ లాల్, కానిస్టేబుల్ జైప్రకాష్ తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చేరారు.